



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 318 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల ఆదివారం 19 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 318 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SUN 19 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ముందు ఎన్సీపీ విలీనం.. తర్వాత ఎన్డీయేలోకి.. మహారాష్ట్రలో బీజేపీ మాస్టర్ ప్లాన్!

- ఎన్సీపీ విలీనంపై జోరుగా చర్చలు
- ముందు విలీనం.. తర్వాత ఎన్డీయే ఫార్ములా
- 15 రోజుల్లో తుది ప్రకటనకు అవకాశం
- విలీనం లేకపోతే ప్రత్యేకంగానే ఎన్డీయేలో చేరే ఛాన్స్
- అధ్యక్ష పదవిపై సునేత్రా పవార్ పట్టు



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) ఎన్డీయేలో చేరే అవకాశాలపై చర్చలు జరుగుతున్న వేళ.. ముందుగా ఎన్సీపీ రెండు వర్గాలు విలీనం కావాలనే

- మిగతా 2లో

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య
- పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న

- మిగతా 2లో




# 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

- రాష్ట్రవ్యాప్తంగా రూ.15,274 కోట్ల పట్టణాభివృద్ధి పనులకు గుడివాడ నుంచి శ్రీకారం
- బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారన్న చంద్రబాబు
- అక్టోబర్ 2 నాటికి ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులను సహించేది లేదని హెచ్చరిక
- ఈ నెల 22 నుంచి "తల్లికి వందనం" కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ



పెన్ పవర్ డెస్క్:పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారని ఘాటుగా వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా గుడివాడలో శనివారం జరిగిన 18వ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రాన్ని కాలుష్య రహిత, చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

స్వచ్ఛ రాజకీయాల కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపన

దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలిచిన గుడివాడ నుంచే స్వచ్ఛ రాజకీయాలకు పునాది పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, తెలుగువారి ఆత్మగౌరవం అనే లక్ష్యాలతోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. గతంలో ఉన్న స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధి, సంక్షేమానికి ఆయన శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం కాదని, పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని కాపాడటమే అసలు లక్ష్యమని వివరించారు.

- మిగతా 2లో




## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- జీఎంఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ తొలిదశ వ్యయం రూ. 4,592 కోట్లు
- తొలిదశలో ఏటా 63 లక్షల మంది ప్రయాణికులకు సేవలు

- మిగతా 2లో



## ధర్మేంద్ర ప్రధాన్ కాదు.. మోడీ రాజీనామా చేయాలి

### కాక్రోచ్ పార్టీ కొత్త డిమాండ్

పెన్ పవర్ డెస్క్: నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలోని అక్రమాలకు నిరసనగా ప్రముఖ పర్యావరణ, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై కాక్రోచ్ జనతా పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష భగ్నం చేసినా మా ఉద్యమం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. సోనమ్ స్థానంలో మేం ఇక్కడే ఉంటాం.. ఇక్కడే మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ముందుగా చెప్పినట్లే జులై 20న తలపెట్టిన చలో పార్లమెంట్

- మిగతా 2లో

## గోదావరిలో గల్లంతైన ఐదుగురూ మృతి.. చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

- పోలవరం జిల్లా ఎటపాక మండలంలో విషాదకర ఘటన
- గోదావరిన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన గిరిజనులు
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు
- ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్

పెన్ పవర్ డెస్క్:పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు

- మిగతా 2లో



## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ

- గుంటూరులో మహిళపై టీడీపీ నేత దాడి ఘటనపై జగన్ ఆగ్రహం
- బుధవారం ఘటన జరిగితే మూడు రోజులు కప్పిపుచ్చారని ఆరోపణ
- ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని తీవ్ర విమర్శలు
- ఇదేనా సుపరిపాలన, మహిళా భద్రత అంటూ సర్కారుకు ప్రశ్నలు
- మహిళల ఆగ్రహం ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:గుంటూరులో ఒక మహిళను వివస్త్రను చేసి, టీడీపీ నాయకుడు దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ అని, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ ఎంత ఘోరంగా

- మిగతా 2లో



## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్..

- గతంలో పవన్ భుజానికి గాయం
- ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్రచికిత్స
- కొన్ని రోజుల కిందటే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి
- హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైనం
- పవనన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేశ్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం పరామర్శించారు. ఇటీవల ముంబ యిలో భుజానికి శస్త్రచికిత్స చేయిం చుకుని

- మిగతా 2లో



## బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత.. పోలీసులపై కారం చల్లిన రైతులు

- బహదూర్‌గూడలో భూసేకరణపై ఘర్షణ
- పోలీసులపై కారం చల్లి దాడి చేసిన రైతులు
- కానిస్టేబుళ్లు సహా పలువు పోలీసులకు గాయాలు
- 600 ఎకరాల భూముల స్వాధీనానికి వ్యతిరేకత
- ఐదు రోజులుగా రైతుల ఆందోళన కొనసాగింపు



పెన్ పవర్ డెస్క్:రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం భూసేకరణ వ్యవహారం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. భూములు స్వాధీనం చేసుకునేందుకు అధికారులు వెళ్లగా రైతులు అడ్డుకోవడంతో

- మిగతా 2లో

## గోదావరిలో ఐదుగురు గిరిజన మహిళలు గల్లంతు: ముగ్గురి మృతదేహాలు లభ్యం



పెన్ పవర్ డెస్క్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం దగ్గర గోదావరి నదిలో ఘోర ప్రమాదం జరిగింది. చేపలు పట్టడానికి వెళ్లిన ఐదుగురు గిరిజన మహిళలు నదిలో మునిగిపోయారు. నదిలో చేపలు పడుతున్న సమయంలో, నీళ్లు లోతుగా ఉన్న వైపు వెళ్లడం వల్లే వీరంతా కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది.

- మిగతా 2లో

# భారత అంతరిక్ష చరిత్రలో నవశకం.. తొలి ప్రైవేట్ రాకెట్ ‘విక్రమ్-1’ ప్రయోగం సక్సెస్

‘మిషన్ ఆగమన్’ పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**‘విక్రమ్-1’ ప్రత్యేకతలు**

దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3డి-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది.

ఈ తొలి ప్రయోగంలో గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్‌కు చెందిన ‘స్కోప్’ ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన ‘వందేమాతరం’ పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి. ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలైన పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా వారు ఈ సంస్థను ప్రారంభించారు.

2022లో ‘విక్రమ్-ఎస్’ అనే సబ్-ఆర్బిటాల్ రాకెట్‌ను ప్రయోగించి, అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన తొలి భారతీయ ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ ఇప్పటికే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తాజా విజయంతో భారత అంతరిక్ష యానంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఒక కీలక శక్తిగా నిలిచింది.

# ఎడిటర్ వ్యూ

## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ

- మొదటి పేజి తరువాయి

విఫలమైందో చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ దారుణానికి చంద్రబాబు ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ఈ ఘటన బుధవారమే జరిగినా, మూడు రోజులపాటు దానిని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, చివరకు ఆ వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చి రాష్ట్ర ప్రజలంతా ఈ పరిపాలనను అసహ్యించుకున్న తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పుడు తానేదో గొప్పగా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు హడావుడి చేయడం మరింత సిగ్గుచేటని అన్నారు. ఆ వీడియోలను కప్పిపుచ్చడంపై చూపిన శ్రద్ధను నిందితులను పట్టుకోవడంపై చూపలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తనపై తొలిసారి దాడి జరిగిన వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించినప్పుడు వారు స్పందించి ఉంటే, ఆ తర్వాత ఇంతటి ఘోరం జరిగేది కాదు కదా అని ప్రశ్నించారు. ఆమె ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని ఉంటే ఈ దారుణం జరిగేదా? అని నిలదీశారు. ఫిర్యాదు చేసిన మహిళకు రక్షణ కల్పించకుండా మౌనం వహించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. “అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నది ఎందుకు? బాధితుల ఫిర్యాదులను స్వీకరించడానికా? లేక అధికార పార్టీ నాయకులు ఏం చెబితే అది చేయడానికా? బాధితురాలికి అండగా నిలవకపోగా, పంచాయితీలు చేయడానికి ప్రయత్నిస్తారా? వీడియోలు బయటకు వస్తేనే చట్టం మేల్కొంటుందా? బాధితురాలి ఫిర్యాదుకు విలువ లేదా? నేరం జరుగుతున్నప్పుడు స్పందించకుండా, ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికిన తర్వాత చర్యల పేరుతో నాటకాలు ఆడటం ఏ రకమైన పోలీసింగ్? రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఈ చంద్రబాబు ప్రభుత్వం కావాలనే దాడులను ప్రోత్సహించింది. ఆ అరాచకాలను కప్పిపుచ్చడానికి పోలీసు వ్యవస్థను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. చట్టాన్ని అధికార పార్టీకి చుట్టంగా, ప్రతిపక్షాలపై వేధింపులకు, అక్రమ కేసులకు ఒక సాధనంగా మార్చి రాష్ట్రాన్ని జంగిల్‌రాజ్‌గా దిగజార్చింది” అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

అధికార పార్టీ నాయకులు ఏం చేసినా పోలీసులు రక్షిస్తారనే ధైర్యం ఈ రెడ్‌బుక్‌పాలనలో గ్రామాలు, వార్డుల స్థాయి వరకూ పాకిందని జగన్ అన్నారు. అందుకే టీడీపీ కూటమికి చెందిన పలువురు నాయకులు దుశ్శాసనుల్లా తయారయ్యారని మండిపడ్డారు. ఎలాంటి దారుణాలు చేసినా, ముఖ్యంగా మహిళలపై దాడి చేసినా, తమను కాపాడటానికి చంద్రబాబు ఉన్నారనే ధైర్యం వారిలో పెరిగిపోయిందని ధ్వజమెత్తారు.

ఈ పరిస్థితి రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా చేసిందని జగన్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల దురాగతాల నుంచి తమను తాము కాపాడుకోవాల్సిన దుస్థితికి మహిళల చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “చంద్రబాబు గారూ, ఇదేనా మీరు చెప్పే మహిళా భద్రత? ఇదేనా మీ సుపరిపాలన? ఇదేనా మీ పోలీసింగ్? మహిళల ఆగ్రహమే మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుంది” అని ఆయన హెచ్చరించారు.

## గోదావరిలో గల్లంతైన ఐదుగురూ మృతి.. చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

- మొదటి పేజి తరువాయి

ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరపున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు

## బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత.. పోలీసులపై కారం చల్లిన రైతులు

- మొదటి పేజి తరువాయి

పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహానికి గురైన కొందరు రైతులు పోలీసులపై కారం చల్లి, రాళ్లు, కుర్చీలు విసురుతూ దాడికి దిగారు. ఈ ఘటనలో పలువురు కానిస్టేబుళ్లు, ఎస్‌ఐలు, సీఐలకు గాయాలయ్యాయి. గాయపడిన అధికారులకు చికిత్స అందించారు. డీసీపీకి కూడా గాయాలైనట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సుమారు 600 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అయితే తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమంటూ రైతులు ఐదు రోజులుగా నిరసన కొనసాగిస్తున్నారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

భూముల స్వాధీన ప్రక్రియ కోసం శనివారం ఉదయం హైడ్రా అధికారులు భారీ బందోబస్తుతో అక్కడికి చేరుకున్నారు. అధికారులు ముందుకు సాగేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. ఉదయం మొదలైన ఉద్రిక్తత సాయంత్రానికి మరింత తీవ్రరూపం దాల్చింది. పరిస్థితి చేదాటడంతో డీసీపీ యోగేశ్ గౌతమ్ రంగంలోకి దిగారు. వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని, చర్చలు జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కలెక్టర్‌కు విన్నవించుకునే అవకాశం కల్పిస్తారని చెప్పారు. రైతుల అనుమతి లేకుండా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోబోరని హామీ ఇచ్చారు. అయినప్పటికీ.. రైతులు వెనక్కి తగ్గలేదు. నిరసన కొనసాగిస్తామని భీష్మించారు.

## 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

- మొదటి పేజి తరువాయి

**అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దానిని తొలగించి ఇప్పుడు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని శుభ్రం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహితంగా మారుస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేరుచేయాలని, ‘నెట్ జీరో’ వ్యర్థాల విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**తప్పు ఎవరు చేసినా ఉపేక్షించం**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేకపోయిందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు, కుట్రలు, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టి, ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ అనడం దారుణమన్నారు.

ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గుంటూరులో మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన టీడీపీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసి అరెస్ట్ చేయించామని, శ్రీకాకుళం ఘటనలోనూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు**

తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, పేదల పక్షాన నిలిచే మనసుందని అన్నారు. ఈ నెల 22 నుంచి 24 మధ్య “తల్లికి వందనం” పథకం కింద 67.47 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,122 కోట్లు జమ చేయనున్నట్లు ప్రకటించారు.

మరోవైపు, 12 ఏళ్ల క్రితం నీళ్లు లేక ఇబ్బంది పడిన కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా 450 టీఎంసీల గోదావరి జలాలను అందించి రూ.50 వేల కోట్ల సంపద సృష్టించామని గుర్తుచేశారు. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటున్నామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి అన్నే నరసింహారావు దంపతులు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. సాయి శ్వేత అనే గృహిణి అమరావతి కోసం తన బంగారు గాజులను విరాళంగా ఇచ్చారు. వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

- మొదటి పేజి తరువాయి

రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ కాదు.. మోడీ రాజీనామా చేయాలి

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమం చేసి తీరుతామని తేల్చిచెప్పింది.

ఈ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ ఫౌండర్ అభిజిత్ దీప్కే మాట్లాడుతూ.. సోనమ్ వాంగ్ చుక్? దీక్షను భగ్నం చేసినంత మాత్రాన మా ఉద్యమం ఆగుతుందనుకుంటే అది వారి పొరపాటేనని అన్నారు. మేము ఇప్పటి వరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం.. కానీ శాంతియుతంగా చేస్తోన్న మా దీక్షను భగ్నం చేశాక ఇప్పుడు ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని దీప్కే పేర్కొన్నారు. మేం ఇక్కడే ఉంటాం.. సోనమ్ స్థానంలో దీక్షను యథావిధిగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జులై 20న తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ వెనక్కి తగ్గొద్దని.. పెద్ద ఎత్తున జంతర్ మంతర్?కు తరలిరావాలని మద్దతుదారులకు సూచించారు.

సోనమ్ వాంగ్ చుక్?ను దీక్షా శిబిరం నుంచి పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సీజేపీ మద్దతుదారులపై పోలీసులు విచక్షణరహితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. శాంతియుతంగా చేస్తోన్న తమ దీక్షను భగ్నం చేసి ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని అన్నారు. మమ్మల్ని ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో మా ఉద్యమం మరింత విస్తరిస్తుందని హెచ్చరించారు.

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా “పవనన్న త్వరగా కోలుకోవాలి” అని ఆయన ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. భుజానికి అయిన గాయం, జరిగిన శస్త్రచికిత్స వివరాలను అడిగారు. వైద్యుల సూచనల మేరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తన పరామర్శ అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. “డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని పరామర్శించాను. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. వైద్యుల సూచనలు పాటిస్తూ వీలైనంత మేర విశ్రాంతి తీసుకోవాలని సూచించాను” అని తెలిపారు. గతంలో భుజానికి గాయం కావడంతో పవన్ కల్యాణ్ కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆయన హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు.

### గోదావరిలో ఐదుగురు గిరిజన మహిళలు గల్లంతు:

## ముగ్గురి మృతదేహాలు లభ్యం

- మొదటి పేజి తరువాయి

ప్రమాదానికి గురైన వారంతా గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందినవారు. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, స్థానికులు కలిసి నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ముగ్గురి మృతదేహాలు లభ్యమవ్వగా, మిగిలిన ఇద్దరి కోసం వెతుకులాట కొనసాగుతోంది. మరణించిన వారిని ఊకె సుశీల (37), ఊకె లక్ష్మి (37), తుర్రం భారతి (40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేష్ (38)గా గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు చనిపోవడంతో గొమ్ముకొత్తగూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాక వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. కాగా, ఈ ప్రమాదంపై ఏపీ మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని పర్యాటకం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రగతితో కలిసి ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రను ‘అన్‌స్టాపబుల్’ శక్తిగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం వద్ద, విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-16కు సమీపంలో సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ప్రఖ్యాత మౌలిక సదుపాయాల సంస్థ జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన ‘జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (+ఎ×ూూా)’ ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. తొలి దశలో భాగంగా రూ. 4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును నిర్మించారు. మొదటి దశలో ఏటా 63 లక్షల (6.3 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండో దశలో 1.2 కోట్లు, మూడో దశలో 1.8 కోట్ల మందికి విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఈ ప్రాజెక్టు పలు ప్రభుత్వాల హయాంలో పురోగతి సాధించింది. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2024 సెప్టెంబర్‌లో ఈ విమానాశ్రయానికి ‘అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం’గా నామకరణం చేశారు. ప్రస్తుతం విశాఖ నగరంలోని ఐఎన్ఎస్ డేగా నేవల్ ఎయిర్‌బేస్ నుంచి కొనసాగుతున్న పౌర విమానయాన కార్యకలాపాలు దశలవారీగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు మారనున్నాయి. ఈ విమానాశ్రయం చుట్టూ ‘ఏరోట్రోపాలిస్’ను అభివృద్ధి చేసే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఈ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ముందు ఎన్సీపీ విలీనం.. తర్వాత ఎన్డీయేలోకి.. మహారాష్ట్రలో బీజేపీ మాస్టర్ ప్లాన్!

- మొదటి పేజి తరువాయి

ఫార్ములాను బీజేపీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై రెండు వర్గాల మధ్య లోతైన చర్చలు జరుగుతున్నాయని.. 15 రోజుల్లో తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెప్పినట్లు ‘న్యూస్18’ పేర్కొంది. 2023 జులైలో ఎన్సీపీ చీలిపోయిన తర్వాత అజిత్ పవార్ వర్గం బీజేపీ-శివసేన ప్రభుత్వంలో చేరింది. ఈ ఏడాది బరామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించారు. అప్పటి నుంచి రెండు వర్గాల విలీనంపై మళ్లీ చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల ఎన్డీయే నేతలు, రెండు ఎన్సీపీ వర్గాల ప్రతినిధులు పలుమార్లు సమావేశమైనట్లు సమాచారం. ఒకవేళ విలీనం సాధ్యంకాకపోతే.. శరద్ పవార్ వర్గం ప్రత్యేక పార్టీగానే ఎన్డీయేలో చేరడం లేదా ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ వర్గానికి చెందిన ఎక్కువ మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు నేరుగా ఎన్డీయేలో చేరాలని కోరుకుంటున్నట్లు సమాచారం. కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వాల్లో భాగమైతే పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారని తెలుస్తోంది. విలీనం జరిగితే పార్టీ అధ్యక్ష పదవిని సునేత్రా పవార్‌కు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అలాగే మహారాష్ట్ర ఆర్థిక శాఖ తమ వర్గానికే ఇవ్వాలని ఆమె పట్టుబడుతున్నారని, శరద్ పవార్ వర్గం కూడా అదే శాఖపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్‌లో మళ్లీ ప్రవేశపెట్టాలని ఎన్డీయే భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# బోయపాలెంలో రోడ్డు ప్రమాదం

### -మిషన్ ఆపరేటర్ మృతి



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూలై 18:** ఎడ్లపాడు: పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడు ఎడ్లపాడు పాత రెవెన్యూ కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఒంటి పులి శ్రీనివాసరావు (34)గా గుర్తించారు. ఆయన ఉప్పరపాలెంలోని ఓ క్వారీలో మిషన్ ఆపరేటర్‌గా కొంతకాలంగా పనిచేస్తున్నట్లు సమాచారం. శుక్రవారం రాత్రి ఎడ్లపాడు నుంచి బోయపాలెం వెళ్తుండగా బోయపాలెం మసీదు సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో శ్రీనివాసరావు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. శ్రీనివాసరావుకు పదేళ్ల క్రితం చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన త్రివేణితో వివాహమైంది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పెన్ పవర్
సెంట్రల్ అంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలోప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ









**విజయవాడ, పెన్ పవర్, జులై, 18:** స్వచ్ఛమైన ఆనందమయ ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంతో స్వర్ణాంధ్ర సాకారానికి ఓ మంచి ఆలోచనతో ముందడుగు వేయాలని.. సమాజంలో మార్పు మన నుంచే మొదలుకావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బల్క్ వేస్ట్ జనరేటర్లు (బీడబ్ల్యూజీఎస్) థీమ్‌తో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన తర్వాత జిల్లా మహిళా, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత మరచి పాలిథిన్ సంచిని వినియోగించి బయటపడేయడం వల్ల సమాజానికి ఎంత నష్టం కలుగుతుందో క్షుణ్నంగా వివరించారు. ప్రకృతి మనకు అమూల్యమైన వరమని, దాన్ని పరిరక్షించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ ముఖ్యంగా సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని.. గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని, మానవ ఆరోగ్యంతో పాటు జీవ వైవిధ్యానికీ తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయని తెలిపారు. ఇంటి నుంచే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, పరిశుభ్రతను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల బహుళ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 ప్రకారం చెత్తను మూలంలోనే నిర్వహించి, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం నినాదంతో ముందుకెళ్తూ బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించడం, ప్రోత్సహించే విధానాలను వివరించారు. రోజుకు 100 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి చేయడం, 20 వేల చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉండటం, రోజుకు 40 వేల లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ నీటిని వినియోగించడం. ఈ మూడింటిలో ఏదో ఒకటి వర్తించినా ఆ సంస్థను బల్క్ వేస్ట్ జనరేటర్‌గా పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞతో పాటు ఇంటి వద్ద వ్యర్థాల నిర్వహణలో చురుగ్గా వ్యవహరిస్తున్న మహిళలకు జ్యూట్ బ్యాగులు, ప్రశంసా పత్రాలు అందించారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్లను సగౌరవంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కె.రమేష్.. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లు కొత్త అవకాశాలు, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమైందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి వెంకటలక్ష్మి, డీఎల్‌పీవో రాఘవన్, ఎంపీడీవో పార్థసారథి, తహశీల్దార్ లలిత, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డయేరియా అనుమానిత కేసులపై నిరంతరం అప్రమత్తం : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, పెన్ పవర్, జులై, 18:** విజయవాడ అర్బన్ పరిధిలోని గిరిపురం ప్రాంతంలో తాగునీటి సరఫరాకు సంబంధించి వదంతులు నమ్మవద్దని.. ఇక్కడి తాగునీరు సురక్షితమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. వైద్య ఆరోగ్యం, నగరపాలక సంస్థ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిస్థితిని అత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షిస్తూ విస్తృత స్థాయిలో క్షేత్రస్థాయి తనిఖీలు, తాగునీటి నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ తెలిపారు. గిరిపురం ప్రాంతంలో తాగునీటి సరఫరా సమయంలో ఇళ్ల వద్దనే రెసిడ్యువల్ క్లోరిన్ పరీక్షలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 200కు పైగా నీటి నమూనాలను సేకరించి పరీక్షించామని.. అదేవిధంగా నైట్రైట్, అమ్మోనియా తదితర పారామీటర్లపై కూడా సమగ్రంగా పరిశీలనలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మరింత శాస్త్రీయ నిర్ధారణ కోసం నీటి నమూనాలను గుంటూరులోని ఐపీఎం ప్రయోగశాలకు పంపించి రసాయన, బ్యాక్టీరియాలజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇప్పటివరకు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో కార్పొరేషన్ సరఫరా చేస్తున్న తాగునీటిలో ఎలాంటి కలుషిత లక్షణాలు గుర్తించలేదని, రెసిడ్యువల్ క్లోరిన్ స్థాయిలు కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు తేలిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజలకు సరఫరా చేస్తున్న నీరుసురక్షితమైన తాగునీరేనని స్పష్టం చేశారు. అయితే ప్రజారోగ్య పరిరక్షణకు మరింత ప్రాధాన్యమిస్తూ తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, చల్లార్చిన అనంతరం మాత్రమే వినియోగించాలని ప్రజలకు సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా విజయవాడ నగరపాలక సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తున్న మినరల్ వాటర్ బబుల్స్‌ను గిరిపురం ప్రాంతంలోని ప్రతి ఇంటికి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలు లేదా అవాస్తవ ప్రచారాలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్, వీఎంసీ స్పెషల్ ఆఫీసర్ జి.లక్ష్మీశ సూచించారు.

# బోడపాడు గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం







**అమృతలూరు (భట్టిప్రోలు) పెన్ పవర్ జులై, 18:** వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు శనివారం అమృతలూరు మండలం బోడపాడు గ్రామంలో నిర్వహించిన"స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ (సాసా)" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనంద బాబు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త,పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక-హానికర వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా తప్పనిసరిగా వేరు చేసి అందించాలని సూచించారు.తడి చెత్తను ప్రతిరోజూ, పొడి చెత్తను ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రత్యేక సేకరణకు ఇవ్వాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత విధానంలో నిర్వహించడం, మొక్కలను నాటి సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు,యువత కలిసి మానవహారం నిర్వహించి,"స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం,చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడం, మొక్కలను నాటి సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం బోడపాడు గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆనంద బాబు సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం,విద్యా కార్యక్రమాలు, కేంద్రంలోని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి సక్రమంగా అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం గ్రామాభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ,ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ,ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలుపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఆనంద బాబు గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత,స్కూల్ పిల్లలు అంగన్‌వాడీ సిబ్బంది,స్వచ్ఛత సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భద్రత విషయంలో రాజీ లేదు


## ఘటనను రాజకీయంగా వాడుకోవద్దు




**గుంటూరు,పెన్‌పవర్, జులై 18:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కృష్ణబాబు కాలనీలో ఇటీవల చోటుచేసుకున్న మహిళపై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. రెండు కుటుంబాల మధ్య నెలకొన్న చిన్న వివాదం ఇంత దురదృష్టకర ఘటనకు దారితీయడం బాధాకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ నిర్వహిస్తూ వారి సమస్యలను నేరుగా వింటూ పరిష్కరిస్తున్నామని గుర్తు చేశారు. అలాంటి నియోజకవర్గంలో ఒక మహిళపై ఈ తరహా దాడి జరగడం అత్యంత విచారకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవడంలో కొంతమంది అధికారుల జాప్యం కనిపించిందని, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై ఇప్పటికే చట్టపరమైన చర్యలు ప్రారంభమయ్యాయని, ఘటనలో ప్రమేయం ఉన్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలకు ఆదేశించినట్లు వెల్లడించారు. మహిళలపై దాడులు, వేధింపులు, అన్యాయాల విషయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధితురాలు ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ కులానికి చెందిన వారైనా, రాజకీయాలకు అతీతంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే ప్రయత్నం చేయడం బాధాకరమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించడం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని, ఇలాంటి సున్నితమైన అంశాలను రాజకీయ రంగు పులమకుండా చూడాలని మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేసిన అధికారుల వ్యవహారాన్ని కూడా తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాల్సిన సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రులు, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదని గళ్ళా మాధవి హెచ్చరించారు. అధికారంలో ఉన్నామనే అహంభావంతో వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, గతంలో దౌర్జన్యాలకు పాల్పడిన వారు రాజకీయంగా ఎలా నష్టపోయారో అందరికీ తెలుసని అన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న గుంటూరులో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగే వరకు వేచి చూడకుండా వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పు చేసిన వారెవరైనా చట్టం ముందు సమానమేనని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు గౌరవం ఇచ్చే నాయకత్వం తమదేనని, అదే సమయంలో తప్పు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే ధైర్యం కూడా తమ ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. పార్టీ, వ్యక్తి, వర్గం అనే తేడా లేకుండా తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్‌టీఐహెచ్ విస్తృత సహకారం

### -ఆర్‌టీఐహెచ్ సీఈవో డా. హరిబాబు





**విజయవాడ, పెన్ పవర్, జులై, 18 :** యువతలోని వినూత్న ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దేందుకు ఆర్టీఐహెచ్ అనేక కార్యక్రమాల ద్వారా విస్తృత సహకారం అందిస్తోందని ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో డా. హరిబాబు అన్నారు. విజయవాడలోని ఎనికేపాడులో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) కార్యాలయంలో శనివారం స్టార్టప్‌లు, మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెస్టిన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన 80 మంది బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో డా. హరిబాబు మాట్లాడుతూ స్టార్టప్‌ల స్థాపన నుంచి వ్యాపార విస్తరణ వరకు అవసరమైన మార్గదర్శకత్వంతో పాటు నిపుణుల సలహాలు వంటి సేవలను అందిస్తున్నామని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐపీఆర్ అటార్నీ సుధీర్.. ట్రేడ్‌మార్క్, బ్రాండింగ్, జీఎస్టీ, మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఒక వినూత్న ఆలోచనను చట్టబద్ధంగా ఎలా రక్షించుకోవాలి, బ్రాండ్ విలువను ఎలా పెంచుకోవాలి, మేధో సంపత్తిని వ్యాపార విజయానికి ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలను ఉదాహరణలతో సహా వివరించారు. కార్యక్రమం అనంతరం సుమారు పది మంది విద్యార్థులు ఆర్టీఐహెచ్ స్పార్క్ కార్యక్రమంలో చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. వీరికి ఆర్టీఐహెచ్ ద్వారా ప్రత్యేక మెంటారింగ్, హ్యాండ్‌హోల్డింగ్, స్టార్టప్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


# నేడు భట్టిప్రోలులో ఉచిత మెగా వైద్య శిబిరం



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 18 :** మండల కేంద్రమైన భట్టిప్రోలు లో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (బిఎఫ్ ఎ) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సమావేశంలో పాల్గొన్న బిఎఫ్ ఏ సభ్యులు శనివారం తెలిపారు. సమావేశంలో పాల్గొన్న తూనుగుంట్ల సాయిబాబా,దొంతు ఆదినారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు మాస్టారు,బూర్లే కిరణ్ కుమార్,వంగర బాబూజీలు మాట్లాడుతూ ఈ నెల 19వ తమ్మన మల్లికార్జున రావు హైస్కూలు నందు ఉదయం గం 9.00 ల నుండి సాయంత్రం గం 5.00 ల వరకూ రమేష్ హాస్పిటల్ (గుంటూరు) వారు,భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (బిఎఫ్ ఏ)వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారన్నారు.ఈ అవకాశాన్ని భట్టిప్రోలు మండల ప్రజలు,చుట్టుప్రక్కల మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. స్పెషాలిటీ డాక్టర్లు కన్సల్టింగ్ మరియు టెస్టులు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నారన్నారు. డా.వివేక్ రెడ్డి హృదయ రోగం, డా.అతీష్ ఎముకల మరియు కీళ్ళు, డా.భాగ్య,స్త్రీ ల వైద్య నిపుణులు.డా. డి.ఎల్.పి సాయికుమార్ మూత్ర పిండాల ఆరోగ్యం, డా. స్నేహ చర్మ సంబంధిత వ్యాధులు, డా.సుభా కట్టా సాధారణ ఆరోగ్యం సమస్యల నిపుణురాలు, హృదయ సంబంధిత, ఎముకల మరియు కీళ్ల, మూత్ర పిండాల ఆరోగ్యాల గ్యాస్, ఊపిరితిత్తులు, సాధారణ ఆరోగ్యంకు సంబంధించిన వైద్యులు పాల్గొనగా, ఇసీజి, ఎకో, బీపీ, ఆర్.బీ.యస్, పి.ఎఫ్.టి, సంబంధించిన టెస్టులు చేయబడతాయని వారు తెలిపారు. పరిసర గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## చికెన్, కోడిగుడ్ల ధరలు భారీగా పెరుగుదల

-సామాన్యులపై అదనపు భారం



**చీరాల , పెన్ పవర్, జులై 18 :** చికెన్, కోడిగుడ్ల ధరలు ఇటీవల భారీగా పెరగడంతో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. గతంలో రూ. 5-6 మధ్య లభించిన కోడిగుడ్డు ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో రూ. 9-10 వరకు విక్రయమవుతోంది. అలాగే స్కిన్‌లెస్ చికెన్ కిలో ధర రూ. 340-350కు చేరింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, వేసవి తీవ్రత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది కోళ్లు మృతి చెందడంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. మరోవైపు సోయా, మొక్కజొన్న వంటి కోళ్ల దాణా ధరలు భారీగా పెరగడంతో ఉత్పత్తి వ్యయం కూడా అధికమైంది. ఈ పరిస్థితులతో పౌల్ట్రీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉత్పత్తి తగ్గడం, వ్యయాలు పెరగడం వల్ల మార్కెట్‌లో ధరలు మరింత పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో కోడిగుడ్లు, చికెన్ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ హెచ్చరించింది. దీంతో వినియోగదారులు ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వివాహ వేడుకలో నూతన దంపతులను ఆశీర్వదించిన పెదపూడి విజయ్‌కుమార్



**చీరాల, పెన్ పవర్, జూలై 18 :** చీరాల మండలం కావూరివారిపాలెంకు చెందిన జనసేన పార్టీ కార్యకర్త ధరబడి సుధీర్ వివాహ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్సీ (మాల) కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెదపూడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ, నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందమయమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆశీస్సులతో వారి జీవితం మరింత సంతోషకరంగా సాగాలని అన్నారు. ఈ వివాహ వేడుకలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు గూడూరు శివరాం ప్రసాద్, పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వధూవరులతో కలిసి జ్ఞాపక చిత్రాలు దిగారు.


## తోట వేణు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం



**గూడూరు, పెన్ పవర్, జులై 18 :** గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వేణు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన పట్టణంలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రత్యేకంగా భోజన సౌకర్యం కల్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా తోట వేణు మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పుట్టినరోజులను ఆడంబరాలకు దూరంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తోట వేణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు

## ఐదో రోజుకు చేరిన హైర్ బస్ డ్రైవర్ల సమ్మె

**చీరాల, పెన్ పవర్, జూలై 18 :** తమ సమస్యల పరిష్కారం కోసం హైర్ బస్ డ్రైవర్లు చేపట్టిన సమ్మె శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డ్రైవర్లు డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా పలుచోట్ల హైర్ బస్సుల సేవలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ తీసుకుని చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని డ్రైవర్లు కోరుతున్నారు. డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని సమ్మె చేస్తున్న డ్రైవర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.




# శ్రీచక్ర యాజమాన్యం కార్మిక వ్యతిరేక వైఖరి విడనాడాలి

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు ధ్వజం

### శ్రీచక్ర కార్మికులు, సిబ్బంది వినతిపత్రం అందజేత

**పెన్ పవర్ కారంపూడి జులై 18 :** శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అన్యాయంగా, అక్రమంగా లాక్‌అవుట్ ప్రకటించి వందలాది మంది కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. శనివారం డాక్టర్ కామ్రేడ్ ఎం. ఆదినారాయణ 20వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు, సిబ్బంది ముప్పాళ్ల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా లాక్‌అవుట్ ప్రకటించిందని, తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన పోరాటానికి సీపీఐ అండగా నిలవాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, లిలాభాలు వచ్చినప్పుడు కార్మికుల శ్రమను వినియోగించుకుని, కష్టకాలం వచ్చిందనే పేరుతో వారిని రోడ్డుపైకి నెట్టివేయడం యాజమాన్యాల నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని విమర్శించారు. లిలాక్‌అవుట్ పేరుతో కార్మికుల



పొట్టకొట్టే హక్కు ఏ యాజమాన్యానికీ లేదు. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడితే సీపీఐ సహించదు అని హెచ్చరించారు. శ్రీచక్ర యాజమాన్యం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు, చట్టబద్ధ హక్కులు, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. శ్రీచక్రను నిలబెట్టింది యంత్రాలు కాదు... కార్మికుల చెమట. వారి శ్రమను విస్మరించి సంస్థ మనుగడ సాధ్యం కాదు. కార్మికుల న్యాయమైన హక్కులను కాలరాసే ఏ ప్రయత్నాన్నైనా సీపీఐ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది" అని ముప్పాళ్ల నాగేశ్వరరావు హెచ్చరించారు. కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చలు జరిపి లాక్‌అవుట్‌ను ఎత్తివేయాలని, కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించి, న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు వేముల వెంకటరెడ్డి, సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, సూరె హనుమంతరావు, వెంకట్రావు, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం కాదు.. ప్రజలే శాశ్వతం

### కుల, మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి

### ఆదినారాయణ 20వ వర్ధంతి సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు

**పెన్ పవర్-కారంపూడి జూలై 18 :** అధికారం కాదు.. ప్రజలే శాశ్వతం" అంటూ ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ ధ్యేయమని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ళ నాగేశ్వరావు పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు, పేదల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ కామ్రేడ్ ఎం. ఆదినారాయణ 20వ వర్ధంతి వేడుకలు శనివారం ఆదినారాయణ కాలనీలోని ఆయన స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. సీపీఐ నాయకులు, కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన నివాళులర్పించారు. విప్లవ గేయాలతో ప్రారంభమైన కార్యక్రమంలో ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన వర్ధంతి సభకు మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న లిసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావులి మాట్లాడుతూ, డాక్టర్ ఆదినారాయణ భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు నేటికీ ప్రజా ఉద్యమాల్లో సజీవంగా ఉన్నాయని అన్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని ఆచరణలో చూపిన నాయకుడిగా, శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీని నిలబెట్టేందుకు, కార్మికుల హక్కుల పరిరక్షణకు విశేష కృషి చేసిన ప్రజానాయకుడిగా కొనియాడారు. ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ అందించడమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. కుల, మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని, దోపిడీ వ్యవస్థ నిర్మూలనకు కమ్యూనిస్టు ఉద్యమంతో ప్రజలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. " ఒకప్పుడు కంకి--కొడవలి గుర్తుతో పోటీ చేసిన కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 19 స్థానాల్లో 18 స్థానాలు గెలిచిన చరిత్రను గుర్తు చేస్తూ, ప్రస్తుత రాజకీయాల్లో స్వార్థం, అవకాశవాదం పెరిగిపోయాయని విమర్శించారు.

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజలి మాట్లాడుతూ, ఆదినారాయణ గొప్ప మానవతావాది అని, పేదల కష్టసుఖాలను తనవిగా భావించి జీవితాంతం పనిచేశారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉద్యమాలకు అండగా నిలుస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తవుతున్నా చిన్నారుల్లో పౌష్టికాహార లోపం, మహిళల్లో రక్తహీనత వంటి సమస్యలు కొనసాగడం బాధాకరమని అన్నారు. మహిళలకు సమాజంలో భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా ముందుకు వస్తేనే ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్యలి మాట్లాడుతూ, డాక్టర్ ఆదినారాయణ ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు, ఉచిత మందులు అందించారని చెప్పారు. భూ సమస్యలు, ప్రజా



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని, సర్పంచ్‌గా పోటీ చేస్తున్న సమయంలో ఆయన అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్‌లి మాట్లాడుతూ, నిజమైన కమ్యూనిస్టు నాయకుడు ఆదినారాయణ అని కొనియాడారు. శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసిన ఘనత ఆయనదేనని చెప్పారు. "ఎర్రజెండా ముద్దుబిడ్డ ఆదినారాయణ" అంటూ, అధికారంలో లేకపోయినా కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు వై. చెంచయ్యలి మాట్లాడుతూ, సొసైటీ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇప్పించడంలో ఆదినారాయణ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రైతాంగం, కార్మికులు, పేదల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్‌లి మాట్లాడుతూ, ఆదినారాయణకు కుటుంబం, పార్టీ రెండు కళ్లు లాంటివని, తన ఇంటినే పార్టీ కార్యాలయంగా మార్చి కార్యకర్తలకు అందుబాటులో ఉంచారని చెప్పారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత నాయకుడని కొనియాడారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబులి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ప్రతి ఉద్యమంలో ఆదినారాయణ ముందుండి పోరాడేవారని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డిలి మాట్లాడుతూ, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి పార్టీ, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడు ఆదినారాయణ అని కొనియాడారు. రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని, నేటి తరం కార్యకర్తలు ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర సుబ్రహ్మణ్యంలి మాట్లాడుతూ, "ఆదినారాయణ అంటే ఒక చరిత్ర" అని పేర్కొన్నారు. రాజకీయాలకు విలువలు తీసుకొచ్చిన నాయకుడని, స్వార్థం తెలియని వ్యక్తిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

టీడీపీ మహిళా అధికార ప్రతినిధి రాజ్యలక్ష్మిలి మాట్లాడుతూ, "పుట్టుక సాధారణంగా ఉండొచ్చు... మరణం అసాధారణంగా ఉండాలి" అనే మాటకు ఆదినారాయణ జీవితం నిదర్శనమని అన్నారు. ఆయన సేవలు వింటుంటే ప్రజలకు సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుందని, బాధితుల్లో చివరి వ్యక్తికి న్యాయం చేరాలన్నదే కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఆదినారాయణ మనవరాళ్లు లిడాక్టర్ అఖిల, లిలిడాక్టర్ అమృతలి భావోద్వేగంగా మాట్లాడుతూ, తమ తాతయ్య పేదల కోసం చేసిన సేవలే తమకు స్ఫూర్తి అని చెప్పారు. పేదలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో తాము వైద్య వృత్తిని ఎంచుకున్నామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచిందని, మానవతా విలువలు తమ తాతయ్య నేర్పించారని చెప్పారు. "పదవుల్లో ఉండేవారు కాదు... ప్రజల గుండెల్లో ఉండేవారే నిజమైన నాయకులు" అని తాతయ్య చెప్పేవారని గుర్తు చేసుకుంటూ, కమ్యూనిస్టు పార్టీ ఉన్నంతకాలం తమ తాతయ్య ఆశయాలు చిరంజీవిగా ఉంటాయని, తాము జీవితాంతం కమ్యూనిస్టు ఆశయాలకే కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లిసత్య మాస్టారు, లిలిడాక్టర్ వెంకటరావు, పలువురు ఆదినారాయణ అభిమానులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రజా ఉద్యమాలకు, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ప్రజానాట్యమండలి విప్లవ గేయాలతో సభకు ఉత్తేజం

డాక్టర్ కామ్రేడ్ ఎం. ఆదినారాయణ 20వ వర్ధంతి సభలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పే గీతాలతో సభికులను ఉత్తేజపరిచారు. ఆదినారాయణ కుటుంబ సభ్యులు దుశాలలతో ఘనంగా సన్మానించారు

కార్యక్రమం ముగింపులో సీపీఐ మండల కార్యదర్శి లిషేక్ సైదాలి వందన సమర్పణ చేశారు. డాక్టర్ ఆదినారాయణ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని పేర్కొంటూ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రెంటచింతల మండల కార్యదర్శి కేతావత్తు రంగనాయకులు, మాచర్ల మండల కార్యదర్శి బాబురావు, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదా శీను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు బైరావపట్నం రామకృష్ణ, ఆర్ పిచ్చయ్య, వెంకట్రావు, మహంకాళి సుబ్బారావు, లచ్చిరెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేముల వెంకటరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి, బి. శీను నాయక్, కుటుంబ సభ్యులు విజయలక్ష్మి,, పద్మావతి, ఝాన్సీ, లెనిన్, బోసు, ఐరిన్, ఆర్యన్, లిలిసూరే హనుమంతరావు, కోటిరెడ్డి, గాలం శ్రీను, శశిదేవి తదితరులు పాల్గొని డాక్టర్ కామ్రేడ్ ఎం. ఆదినారాయణకు ఘన నివాళులర్పించారు.

# రైతుల సమక్షంలోనే రీసర్వే, రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్





**విజయవాడ, పెన్ పవర్, జులై, 18 :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రైతుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచెర్ల మండలం కంచికచెర్ల గ్రామం, నందిగామ మండలం సోమవరం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరుగుతుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన రీసర్వేలో చోటుచేసుకున్న లోపాలు, భూ సరిహద్దుల నిర్ణయంలో జరిగిన పొరపాట్లు, జాయింట్ ఎల్పీ నంబర్ల వంటి సమస్యలు పునరావృతం కాకుండా రీసర్వే--2.0ను అమలు చేస్తున్నామని తెలిపారు. సర్వే ప్రారంభానికి ముందే సంబంధిత రైతులకు సమాచారం అందించి, వారి లేదా కుటుంబ సభ్యుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే అనంతరం డాక్యుమెంట్ల పరిశీలన ద్వారా భూ హద్దులను రైతు సమక్షంలోనే నిర్ధారించి, సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందే వరకు ప్రతి దశలో రైతులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఫేజ్--1లో 628, ఫేజ్--2లో 748, ఫేజ్--3లో 729, ఫేజ్--4లో 1,645 గ్రామాల్లో సర్వే పూర్తవుతుండగా, ప్రస్తుతం ఫేజ్--5లో 1,343 గ్రామాల్లో సుమారు 2,800 బృందాలు అత్యాధునిక రోవర్ పరికరాలతో రీసర్వే నిర్వహిస్తున్నాయని తెలిపారు. రైతుల సమక్షంలో భూ వివరాలు, పత్రాలను సరిపోల్చడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2027 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం, సర్వే శాఖ సమన్వయంతో కృషి చేస్తున్నట్లు డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ వై.మెహనరావు, నందిగామ డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్లు జె.బసవరావు, సాంబశివరావు, మండల సర్వేయర్ నరేంద్ర, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రూ 99 లక్షల నిధులతో డ్రైనేజీ మరమ్మత్తులు పనులు ప్రారంభం



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 18 :** మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో నున్న కనగాల అప్ ల్యాండ్ (మురుగు కాలువ) పూడిక తీత పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వెల్లటూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వై కరుణ శ్రీనివాసరావు మాట్లాడుతూ వేమూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్క ఆనందబాబు సహాయ సహకారాలతో ఈ డ్రైయిన్ మరమ్మత్తు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రూ 99.90 లక్షల అంచనాలతో రూపొందించిన ఈ పనులను 12 కిలోమీటర్ల నిడివి గలిగిన ఈ మురుగు కాలువ పొడవునా పూడిక తీసి,గుర్రపు డెక్క,తూటికాడ ఆకు తొలగించి రైతులకు ఉపయోగ పడేవిధంగా చేయాలన్న దే ఎమ్మెల్యే ఆనందబాబు ఉద్దేశ్యమని కరుణ శ్రీనివాసరావు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు ఇరిగేషన్,డ్రైనేజీ కాలువలు మరమ్మత్తులకు నోచుకోక పోవటం సిగ్గుచేటని తెలిపారు. పలువురు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ డి ఈ ఈ. పి వీరయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయ వరప్రసాద్,పి కళ్యాణ్ బాబు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వెంకటేశ్వర రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్, పలువురు డ్రైనేజీ సిబ్బంది. సాగునీటి సంఘం డైరెక్టర్లు, తెలుగుదేశం, జనసేన కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలులో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 18 :** సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వాడటాన్ని నిరోధిస్తే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని భట్టిప్రోలు మండల ప్రత్యేక అధికారి జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎన్ వెంకటరమణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమం సందర్భంగా ర్యాలీ, మానవహారం,ప్రతిజ్ఞ నిర్వహించారు. డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం నిర్వహింప తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి ఈ సందర్భంగా కొనసాగిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పలువురు అధికారులు,ప్రజలు, యానిమేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగానంతరం వాటిని బహిరంగ ప్రదేశాలలో పడవేయటం వలన అవి పర్యావరణ కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయన్నారు. కనుక ఆ ప్లాస్టిక్ ను వినియోగించతానికి ప్రజలు స్వస్తి చెప్పాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వర్షపు నీరు నిల్వచేరకుండా ప్రజలు తగులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అధికారులు కూడా ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటిస్తూ నీరు నిలవ లేకుండా చూడాలన్నారు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దారు జి. నాగరాజు,ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,సి సి దాసరి హనోకు,మరియు యానిమేటర్లు, మండల పరిషత్,రెవెన్యూ కార్యాలయాలలోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాలలో సేవాభావానికి నిదర్శనం

### ఉచిత సేవలకు ముందుకొచ్చిన నిరుద్యోగ గృహిణి



**పర్చూరు, పెన్ పవర్, జూలై 18:** పర్చూరు మండలంలోని ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ఒక్కరే ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే 20 నుంచి 60 మంది రోగులకు ఓపికగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్యశాల ఎల్లప్పుడూ రోగులతో రద్దీగా ఉండటం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. డాక్టర్ చంద్రశేఖర్ సేవా దృక్పథానికి స్ఫూర్తి చెందిన పోతుకట్ల గ్రామానికి చెందిన బీకాం డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ గృహిణి శ్రీమతి కె. నాగరాజ శనివారం వైద్యశాలలో స్వచ్ఛందంగా ఉచిత సేవలు అందించేందుకు ముందుకొచ్చారు. హోమియోపతి వైద్య విధానాన్ని నేర్చుకుంటూ, ప్రజలకు సేవ చేయాలని, భవిష్యత్తులో ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు పొందేందుకు అనుభవం సంపాదించాలని భావించి తనను స్వచ్ఛంద సేవకురాలిగా చేర్చుకోవాలని కోరుతూ వైద్యాధికారికి లేఖ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజాసేవ కోసం ఒక నిరుద్యోగ గృహిణి ముందుకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాలపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఆమె వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. అలాగే ఆమె సేవా దృక్పథాన్ని ప్రజల సమక్షంలో అభినందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, రోజూ వివిధ ప్రాంతాల నుంచి రోగులు ఉప్పుటూరు వైద్యశాలకు రావడం, ఒక నిరుద్యోగ గృహిణి స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్పందించి ఉప్పుటూరులో నూతన ప్రభుత్వ హోమియో వైద్యశాల భవన నిర్మాణంతో పాటు అదనపు వైద్య సిబ్బందిని కేటాయించి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాలకు వచ్చిన రోగులు, గ్రామస్తులు పాలేరు శ్రీనివాసు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో ఏపీ జర్నలిస్టు ఫోరం సమావేశం

### ఇంటర్మీడియట్ వరకు ఫీజు రాయితీ అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**చీరాల, పెన్ పవర్, జూలై 18 :** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు రాయితీని ఇంటర్మీడియట్ వరకు కూడా వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపీజేఎఫ్) చీరాల నియోజకవర్గ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించిన ఏపీజేఎఫ్ చీరాల నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డి. విజయభాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ కె. ప్రభాకరరావు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు పి. శివ రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహా టీవీ చైర్మన్ మారెళ్ల వంశీకృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షుడు జి. కృష్ణాంజనేయులు సూచనల మేరకు చీరాల నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ కమిటీల ఏర్పాటు అనంతరం జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా వంటరి నాగమణి బాబు (వార్త), ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి దిలీప్ కుమార్ (బీఆర్కే న్యూస్), ఉపాధ్యక్షుడిగా షేక్ బాషా (హెచ్ఎం టీవీ), సహాయ కార్యదర్శి, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్‌గా ఎన్. రమేష్ (మహా న్యూస్), కోశాధికారిగా గుమ్మడి సూర్యప్రకాశ్ (సీవీఆర్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ గనీ భాష, దగ్గుబాటి రాంబాబు (హెచ్ఆర్సీ), ఎస్. రాజు (వార్త--వేటపాలెం), దేవరపల్లి దిలీప్ (ఐ న్యూస్) ఎన్నికయ్యారు. సీనియర్ జర్నలిస్ట్ కె. ఇజ్రాయిల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**బాపట్ల, పెన్ పవర్, జూలై 18:** బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నుంచి ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. దివ్యతేజోమూర్తి ముఖ్య అతిథిగా హాజరుకాగా, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. హిమబిందు ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అతిథులు, వైద్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఇండోర్ మొక్కలు అందించి ఘనంగా సత్కరించారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు వివిధ విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందించారు. కంటి పరీక్షలను అప్తాలమిక్ ఆఫీసర్ జి. అజయ్, దంత పరీక్షలను డా. నవ్య, డా. దివ్య (సిరి డెంటల్ కేర్, బాపట్ల), చర్మం, హెయిర్ సంబంధిత పరీక్షలను డా. కె. మధుబాబు (రెనీస్ రీజాయిస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్), స్త్రీల వైద్య పరీక్షలను డా. హసీనా బేగం (విజయ హాస్పిటల్, చీరాల) నిర్వహించారు. మొత్తం 949 మంది ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. వారిలో 256 మందికి కంటి పరీక్షలు, 122 మందికి దంత పరీక్షలు, 356 మందికి చర్మం, హెయిర్ పరీక్షలు, 215 మందికి స్త్రీల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. కె. కృష్ణకుమారి, శ్రీమతి జి. కళ్యాణి సమన్వయంతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. హిమబిందు, వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత వైద్య బృందం, ముఖ్య అతిథులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ, సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

# పసుమర్రులో పేకాట స్థావరంపై రూరల్ పోలీసుల దాడి

### 10 మంది పట్టివేత

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూలై 18 :** మండలంలోని పసుమర్రు గ్రామ పరిధిలోని పొలాల్లో పేకాట (కోతముక్క ఆట) నిర్వహిస్తున్న వారిపై చిలకలూరిపేట రూరల్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.19,300 నగదు, 10 సెల్‌ఫోన్లు, 4 మోటార్‌సైకిళ్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ, చిలకలూరిపేట మండల పరిధిలో కోడిపందాలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్య కలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ఐ ఎ ఎల్ పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా అసాది సత్యనారాయణ

### -మొపూరి తారక రామారావు ఏకగ్రీవ ఎన్నిక







**చీరాల, పెన్ పవర్, జూలై 18 :** భారత న్యాయవాదుల సంఘం (ఐ ఎ ఎల్) చీరాల యూనిట్ 22వ మహాసభలు శనివారం స్థానిక రోటరీ హాలులో సీనియర్ న్యాయవాది పి.ఎన్.ఎల్.వి. ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు ఐ ఎ ఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి, బార్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ చలసాని అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. చీరాల కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదుల కోసం విశ్రాంతి గదుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు సాధించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తనను అత్యధిక ఓట్లతో వరుసగా రెండోసారి గెలిపించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐ ఎ ఎల్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి షైక్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూదరాజు శశికిరణ్ న్యాయవాదుల ఐక్యత, సంఘ బలోపేతం గురించి ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో ఐ ఎ ఎల్ చీరాల పట్టణ గౌరవ అధ్యక్షుడిగా టి.జె. సాయి బాబు, అధ్యక్షుడిగా అసాది సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గౌరవ రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా మొపూరి తారక రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతర పదవులకు పి.వి. విజయలక్ష్మి, బోయిన శ్రీనివాసులు, కే. ఉదయ్ భాస్కర్ (ఉపాధ్యక్షులు), అసాది సతీష్ రెడ్డి (వర్కింగ్ సెక్రటరీ), జాస్తి శ్రీనాథ్, ఎల్. పద్మిని, గాదంశెట్టి ప్రదీప్ కుమార్ (కార్యదర్శులు), ఉల్లి పావని, తన్నీరు సురేష్, కొనికి శేషగిరిరావు, డి. పున్నయ్య (సహాయ కార్యదర్శులు), షైక్ పర్వీన్ (కోశాధికారి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కొత్త కార్యవర్గానికి సభలో పాల్గొన్న న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కారంపూడి మండలంలో ప్రతినెల మూడవ శనివారం జరిగే " స్వర్ణాంధ్ర - స్వచ్ఛ రథం " కార్యక్రమం

### "వరద భద్రత " " బల్క్ వేస్ట్ జనరేటర్లు" " కాలువల పూడిక తీయుట" అంశాలపై అవగాహన ర్యాలీలు








**పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జూలై 18:** కారంపూడి మండలంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహిం చు, " స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈరోజు శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మండల పరిషత్తు కారంపూడి వారి ఆధ్వర్యంలో "వరద భద్రతా పద్ధతులపై అవగాహన," బల్క్ వేస్ట్ జనరేటర్లు" అనే అంశాలపై అవగాహన, ర్యాలీలు, కాలువల లో పూడికతీయుట, వంటి కార్యక్రమాలు చేపట్టారు. కారంపూడి లోని" ఏపీ మోడల్ స్కూల్ "లో జరిగిన అవగాహన సదస్సు లో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలలో ప్రభుత్వం నిర్దేశించిన అంశాలైన వరద భద్రతా పద్ధతులు అనగా వర్షాకాలంలో కాలువలు, నాలాలలో పూడికతీత, వరద ముప్పు ఉన్న ప్రదేశాలలో చెత్తాచెదారం తొలగించడం, డ్రైన్ ల లో, నీటి ప్రవాహాలలో వ్యర్థాలను పారవేయడం నివారించాలని, మరియు బల్క్ వేస్ట్ జనరేటర్లు అనగా రోజుకి 100 కేజీల మించి, చెత్తను, సుమారుగా 10,000 లీటర్ల నీటిని ఉపయోగించే రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు, హోటల్లు, టూరిజం ప్రదేశాలు, మాంసం మార్కెట్లు, రైల్వే కాలనీలు, కళ్యాణ మండపాలు వంటి, వాటిలో, తడి చెత్తను సొంత ప్లాంట్లలో ప్రాసెసింగ్ చేయాలని, పొడి మరియు ప్రత్యేక చెత్తలను స్థానిక పంచాయతీ వారి తోపుడు బండ్లు వారికి అప్పజెప్పాలని తెలియజేస్తూ, విద్యార్థులు వసతి గృహాలలో పరిశుభ్రతను పాటిస్తూ, పైన చెప్పిన విషయాలను పాటించాలని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుహాసిని, ఉపాధ్యాయులు సాంబశివరావు, మలేరియా సూపర్వైజర్ లాలూ నాయక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాక్సెన్ యూనివర్శిటీ లో డిగ్రీ పట్టా అందుకున్న ఆమంచి వెంకటేశ్వర్లు నాయుడు





**హైదరాబాద్, పెన్ పవర్, జూలై 18:** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న జె ఆర్ సి కన్వెన్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన వాక్సెన్ యూనివర్శిటీ పట్టాభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమంచి వెంకటేశ్వర్లు నాయుడు విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టాను అందుకున్నారు. ఈ వేడుకలో చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ గారు కుటుంబ సమేతంగా పాల్గొని, తన కుమారుడు ఆమంచి వెంకటేశ్వర్లు నాయుడు డిగ్రీ పట్టా అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పట్టాభిషేక కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమంచి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు నాయుడికి అభినందనలు తెలియజేసి, ఆయన ఉన్నత విద్యతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ టెస్టుల గందరగోళం - రోగుల అవస్థలు

కోవిడ్ లక్షణాలతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వచ్చిన పలువురు రోగులు పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారో తెలియక ఆసుపత్రి ప్రాంగణమంతా తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోవిడ్ టెస్టింగ్ కేంద్రంపై స్పష్టమైన సూచిక బోర్డులు లేకపోవడంతో రోగులు అయోమయానికి గురవుతున్నారు. ఆసుపత్రిలో "ఫోన్ ఉంటేనే ఓపీ" అనే బోర్డులు కనిపిస్తుండగా, కోవిడ్ పరీక్షల కోసం ఎక్కడికి వెళ్లాలనే విషయంపై మాత్రం ఎలాంటి స్పష్టత లేకపోవడంపై రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిన్న సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఐసోలేషన్ ఏర్పాటు చేసి, కోవిడ్ లక్షణాలతో వచ్చే వారికి పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ, ఈరోజు మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి కనిపించిందని రోగులు ఆరోపిస్తున్నారు. టెస్టింగ్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పలువురు ఆసుపత్రి మొత్తం వెతికినా ప్రయోజనం లేకపోయిందని వాపోతున్నారు. కోవిడ్ వంటి అంటువ్యాధి విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న తరుణంలో, ప్రభుత్వాసుపత్రిలోనే టెస్టింగ్ ప్రక్రియపై స్పష్టత లేకపోవడం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కోవిడ్ పరీక్షల నిర్వహణను సక్రమంగా ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం ఏపీఎస్పీ డీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం



**ఆత్మకూరు పెన్ పవర్ జూలై 18 :** ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఈరోజు ఆత్మకూరు డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఏఏఓ, ఈఆర్వో, జేఏఓ, సబ్ ఈఆర్వోలు మరియు ఇంజనీరింగ్, అకౌంట్స్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నూతన వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేసే ప్రక్రియలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం సంస్థకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అలాగే ఆర్డీఎస్ఎస్ (ర్డుస్ ) పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, నిర్దేశిత గడువులోపు అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రెవెన్యూ వసూళ్లలో మరింత పురోగతి సాధించాలని, బకాయిలు ఉన్న వినియోగదారుల నుండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బిల్ స్టాప్ సర్వీసులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే బిల్లింగ్ పరిధిలోకి తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలను తగ్గించే చర్యలు చేపట్టాలని, ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించేలా ముందస్తు నిర్వహణ పనులు చేపట్టాలని, ఫీల్డ్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి అధికారి తన పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ సంస్థ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఆత్మకూరు పట్టణ విద్యుత్ సెక్షన్‌లో విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యుత్ బిల్లుల వసూళ్లు దశలవారీగా పూర్తిగా డిజిటల్ విధానంలో జరిగేలా సంస్థ చర్యలు చేపడుతోందని తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులపై యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా అకౌంట్స్ విభాగం గత కొద్ది రోజులుగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కౌంటర్ వద్దకు వచ్చే వినియోగదారులకు యూపీఐ, క్యూ ఆర్ కోడ్, మొబైల్ యాప్‌లు తదితర డిజిటల్ చెల్లింపు విధానాలపై సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బాను నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చిన్నస్వామి నాయక్, సుధీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఏఏఓలు, ఈఆర్వోలు, జేఏఓలు, సబ్ ఈఆర్వోలు, ఇంజనీరింగ్ మరియు అకౌంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్నపురంలో రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులు

### కొత్తగా రూ.కోటి తారు రోడ్డు ప్రారంభం
### కోరమాండల్ కంపెనీ 'కోరభూమి' దత్తత కార్యక్రమాలు అభినందనీయం
### మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ లక్ష్యంకోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు పెన్ పవర్ జూలై 18:** కోవూరు నియోజకవర్గంలోని వెంకన్నపురం గ్రామంలో శనివారం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన 3 కిలోమీటర్ల తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య సహకారంతో గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో 600 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ల శిక్షణ, ఉపాధి కేంద్రాన్ని పరిశీలించి, అనంతరం కోరమాండల్ కంపెనీ ఏర్పాటు చేసిన గ్రో మోర్ న్యూట్రి క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వెంకన్నపురం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ పేదల ప్రభుత్వంగా నిరూపిస్తున్నారని పేర్కొన్నారు.

**గ్రామాభివృద్ధి కీలకం:** మాజీ ఐఏఎస్ అధికారి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ కృష్ణయ్య లాంటి వారు తమ సొంత గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తే ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతుందని అన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ సొంత ఊరి అభివృద్ధిపై ఆయన నిరంతరం దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. గ్రామాల సమస్యల పరిష్కారంపై తనకు కూడా విలువైన సూచనలు చేస్తుంటారని తెలిపారు. ఆయన సహకారంతో కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ 'కోరభూమి' పేరుతో వెంకన్నపురం గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కోరమాండల్ కంపెనీ ఈ రోజు ప్రారంభించిన





రోడ్డుకి ఇరువైపులా రూ.35 లక్షల వ్యయంతో 600 మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.

**కలెక్టర్ సహకారంతో అభివృద్ధికి వేగం:** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఏ మంచి కార్యక్రమాన్ని ప్రతిపాదించినా వెంటనే ఆమోదిస్తూ సహకరిస్తున్నారని కొనియాడారు. ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే కోవూరు నియోజకవర్గానికి పలు పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని చెప్పారు. డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని, పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడంలో కలెక్టర్ సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్న ఆయన లక్ష్యానికి అనుగుణంగా కృష్ణయ్య మహిళల కోసం కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం సంతోషకరమన్నారు. సొంత నిధులతో కుట్టుమిషన్లు అందుబాటులో ఉంచి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో 250కి పైగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారని, మహిళల సాధికారతకు తోడ్పడుతున్నారని గుర్తు చేశారు.

**వెంకన్నపురంలో అభివృద్ధి పనులు:** వెంకన్నపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. రూ.7.85 లక్షలతో సీసీ డ్రెయిన్ల నిర్మాణం, రూ.24.50 లక్షలతో కాలువల పూడికతీత, ఆయకట్టు రోడ్ల అభివృద్ధి, రూ.5 లక్షలతో కొత్త విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టామని చెప్పారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నాలుగు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఫ్ ) ద్వారా రూ.2.72 లక్షల ఆర్థిక సహాయం అందించామని, మొత్తం వెంకన్నపురం పంచాయతీలో రూ.1.40 కోట్లకు పైగా అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. గ్రో మోర్ న్యూట్రి క్లినిక్ ప్రారంభం అనంతరం కోరమాండల్ కంపెనీ



ఏర్పాటు చేసిన గ్రో మోర్ న్యూట్రి క్లినిక్‌ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోవూరు డెల్టా ప్రాంతం కావడంతో రైతులకు ఉపయోగపడే ప్రతి వ్యవసాయ కార్యక్రమం తనకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ క్లినిక్ ద్వారా భూసార పరీక్షలు, ఆకు పరీక్షలు, డ్రోన్ సర్వీసు సేవలు వంటి ఆధునిక వ్యవసాయ సేవలు అందుబాటులోకి రావడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. క్లినిక్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ సేవలను రైతులు ఎలా వినియోగించుకోవాలో వివరించాలని సూచించారు. అధికంగా యూరియా, ఇతర రసాయన ఎరువులను విచక్షణారహితంగా వినియోగించడం వల్ల భూమి, పంటలు దెబ్బతింటాయని రైతులకు సూచిస్తూ, రాబోయే తరాలకు సారవంతమైన భూమి, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అదే వేదికపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తరపున రూపొందించిన పర్యావరణహిత జనపనార సంచులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ కృష్ణయ్య, కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బా రెడ్డి, తెదేపా కొడవలూరు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు, కోవూరు రైతు సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జగనన్న 2.0 సూపర్ యాప్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 18:** నాయుడుపేటలోని క్యాంపు కార్యాలయంలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో జగనన్న 2.0 సూపర్ యాప్ క్యూఆర్-కోడ్ ను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు మరియు కార్యకర్తల కోసం తీసుకువచ్చిన యాప్ ను పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలతో జగనన్న 2.0 సూపర్ ఆప్ " క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించామని తెలిపారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలనతో సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించినా..కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను, అవినీతి, అన్యాయాలను ప్రశ్నించినా ... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగిన వారిని తీవ్రంగా వేధిస్తూ సోషల్ మీడియా వేదికల్లో ఆ సమాచారం తొలగించడం వంటి అన్యాయాలను దీటుగా ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు,కార్యకర్తల కోసం జగనన్న 2.0 సూపర్ ఆప్ ను పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన కంటెంట్ ను తొలగిస్తున్నారు. అందుకే జగనన్న 2.0 సూపర్ యాప్ ను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త యాప్ లో నేరుగా తమ





అభిప్రాయాన్ని వెల్లడించవచ్చున్నారు. పార్టీ నేతలంతా నేరుగా కార్యకర్తలతో టచ్ లో ఉండేలా యాప్ రూపుకల్పన జరిగిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇందులో నిరభ్యంతరంగా చెప్పుకోవచ్చన్నారు. తమపై అన్యాయంగా,అక్రమంగా పెట్టిన కేసులు వివరాలను పార్టీ కార్యకర్తలు పంచుకోవచ్చని వెల్లడించారు. గ్రామస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు అందరూ ఒకే వేదికపై అనుసంధాన అవుతారని, క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పోలీసుల వేధింపులు వంటి అంశాలను నేరుగా పార్టీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఈ యాప్ ద్వారా ఉంటుందని వివరించారు. పార్టీ నిర్వహించే సమావేశాలు,ప్రెస్ మీట్ లు, ముఖ్య ప్రకటనలు, కార్యక్రమాలు అన్ని లైవ్ ఫీడ్ రూపంలో ఇందులో ఉంటాయని తెలిపారు. యాప్ ను భవిష్యత్తులో మరింత విస్తరించి కార్యకర్తల సమస్యలపై వెంటనే స్పందించేలా అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. రాజకీయ వేధింపులు, పోలీసుల ఇబ్బందులను నమోదు చేసుకోడానికి పార్టీ రూపం అందించిన డిజిటల్ డైరీని సైతం ఈ యాప్ లో అనుసంధానం చేయనున్నారని తెలియజేశారు. దీంతో బాధితులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు కలికి మాధవరెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,వైసిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా భవాని శంకర్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదారత్నశ్రీ,వైసీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, దొరవారిసత్రం మండల వైసీపీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి,తడ మండల వైసీపీ అధ్యక్షులు ఆర్ముగం,వైసిపి మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,చదలవాడ కుమార్,మునస్వామి నాయుడు, గంధవల్లి సిద్దయ్య,పేట చంద్రారెడ్డి ముత్యాల రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత మహేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 18:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విద్యానగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కిలివేటి సంజీవయ్య ధైర్యంగా ఉండాలని,త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని తిరిగి ప్రజాసేవలో, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ,ఏ అవసరం వచ్చినా పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం కార్యకర్తలేనని, ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావించే సంస్కృతి వైఎస్సార్‌సీపీదేనని కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఐక్యతతో ముందుకు సాగితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,నాయకులు మీజురు వంశి,తేజ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాల చోరీ ముఠా అరెస్ట్

### ఇద్దరు నిందితులతో బాటు,చోరీ సొత్తు స్వాధీనం

**పలమనేరు,పెన్ పవర్,జులై 18:** చిత్తూరు జిల్లాలో వరుసగా జరుగుతున్న అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాల చోరీ కేసులను గంగవరం పోలీసులు ఛేదించారు. ఇద్దరు అంతర్రాష్ట్ర వాహనాల చోరీ ముఠా సభ్యులను అరెస్ట్ చేసి,చోరీకి గురైన వాహనంతో పాటు ఇతర సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఇప్పటికే చిత్తూరు సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్ పర్యవేక్షణలో, గంగవరం సీఐ బి. పరుశురాముడు ఆధ్వర్యంలో ఎస్.ఐ. ఎ.వెంకటనారాయణ, సబ్ డివిజన్ ఐడీ పార్టీ,స్టేషన్ సిబ్బంది ప్రత్యేక నిఘా నిర్వహించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం గంగవరం మండలం గండ్రాజుపల్లి చెక్‌పోస్ట్ వద్ద చెన్నై -బెంగళూరు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించి, గంగవరం పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 70/2026 కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తమిళనాడుకు చెందిన ఎం. వెంకటేషన్ (29),ఎం. సెల్వకుమార్ అలియాస్ చిన్నపాయ (32)తో పాటు మరో నిందితుడు టి. ఆనంద్ రాజ్ కలిసి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల్లో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాలను లక్ష్యంగా





చేసుకుని ముందుగా రక్కీ నిర్వహించి, అనంతరం చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా ఈ ఏడాది మే 5న గంగవరం మండలం మబ్బువారిపేట గ్రామంలో రోడ్డుపై పార్క్ చేసి ఉన్న ఏపీ03 టీకే 3817 నంబర్ గల అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని,అందులో ఉన్న 27 అల్యూమినియం పాల క్యాన్‌లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన వాహనాన్ని స్వాధీనం చేసుకోగా, పాల క్యాన్‌లను గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించినట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఈ కేసులో మూడో నిందితుడు టి.ఆనంద్ రాజ్ ఇప్పటికే చిత్తూరు సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో వాహనాల చోరీలు,ఇతర ఆస్తి నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని సూచించారు.

# ఎమ్మెల్యే సునీల్ కుమార్ చొరవతో మెప్మా పరిధిలోకి చిల్లకూరు స్వయం సహాయక సంఘాలు : జిల్లా మెప్మా ఐబి అంకయ్య

**గూడూరు, పెన్ పవర్,జూలై,18:** చిల్లకూరు స్వయం సహాయక సంఘాలు గత రెండున్నర సంవత్సరాల నుండి డిఆర్డిఏ నుండి వేరైనా ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందకుండా ఉండడంతో సంఘాల వినతి మేరకు ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చొరవ తీసుకొని మెప్మా పరిధిలోకి చేర్చడం జరిగిందని ఎమ్మెల్యేకు స్వయం సహాయక సంఘాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని జిల్లా మెప్మా ఐబి అంకయ్య పేర్కొన్నారు. శనివారం చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చిల్లకూరు స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మెప్మా ఐబి అంకయ్య మాట్లాడుతూ చిల్లకూరు లోని 4 స్వయం సహాయక సంఘాలు సుమారు రెండున్నరేళ్ల క్రితం డీఆర్‌డీఏ నుంచి బయటకు వచ్చిన ఈ సంఘాలకు అప్పటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు లింకేజీ వంటి ప్రయోజనాలు అందడం లేదని సభ్యులు తెలిపారు. ఈ సమస్యను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో మెప్మా ఎండీ, పీడీలతో చర్చించి వెబ్‌సైట్‌లో గ్రూపులను తిరిగి నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు అధికారులు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా గూడూరు మెప్మా సిఎంఎం కాంతయ్య, సీవోలు పావని, చందన, విష్ణు, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు సులోచన, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధన

### ప్రతి ఇల్లు, ప్రతి వీధి, ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి
### విద్యార్థులు, యువత పరిశుభ్రతకు రాయబారులుగా మారాలి
### కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు పెన్ పవర్ జులై 18:** శనివారం కొడవలూరు మండలం వెంకన్నపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, సమీప గృహాల నుంచి ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములవ్వాల్సిన ఉద్యమమని అన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు తడి, పొడి చెత్త వేరు చేయడం, సేంద్రియ వ్యర్థాలతో కంపోస్టు తయారు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఆహారాన్ని వృథా చేయకుండా ఉండటంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువత పరిశుభ్రతకు రాయబారులుగా ముందుండి తమ కుటుంబాలు, గ్రామాల్లో



అవగాహన కల్పించాలని సూచించారు. 'ప్రతి ఇల్లు -- ప్రతి వీధి -- ప్రతి గ్రామం' పరిశుభ్రంగా ఉండేలా అందరం కలిసి పనిచేద్దామని, మన వెంకన్నపురాన్ని ఆదర్శ పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలి

**పలమనేరు,పెన్ పవర్,జులై 18:** ఆర్టీసీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని సి.ఐ.టి.యూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆర్టీసీడిపో నందు నాయకులు పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కనీస వేతనాలు 26వేల రూపాయలుగా వెంటనే పెంచాలని అన్నారు. 30వ తేదీన చలో కలెక్టరేట్ ధర్నాకి పాల్గొనాలని,అందుకు పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గిరిధర్ గుప్తా,ఉపాధ్యక్షుడు గంగరాజులు మాట్లాడుతూ.. కనీస వేతనం 26 వేల రూపాయలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము ఇవ్వాలని,ఇప్పటికీ ప్రభుత్వము 2011 నుండి 2026 వరకు 15 సంవత్సరాలుగా వేతనాలు పెంచలేదన్నారు. కార్మికులు చాలని జీతాలతో ధరలు అధికంగా ఉండడం వల్ల కుటుంబాన్ని పోషించడం చాలా



దారుణంగా ఉందిని, కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు రాజా, జయంతి,సుధాకర్, లక్ష్మయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రతాప్,నీలమ్మ, దావత్,అఫ్జల్, నిరంజన్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమికి టిక్కెట్ల సవాల్

**విజయవాడ, జూలై 18 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయం మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలు సమయం దగ్గర పడుతోంది. ఈ సారి ఎన్నికల బరిలో అధికార కూటమి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదు.. ఆయా పార్టీల మధ్య సమన్వయమే. సార్వత్రిక ఎన్నికల్లో లభించిన క్లీన్ స్వీప్ విజయం తర్వాత, క్షేత్రస్థాయిలో కూటమి గ్రాఫ్ బలంగా ఉంది. వైసీపీ రక్షణాత్మక ధోరణిలో ఉండటంతో, తాము గెలుపు గుర్రాలమనే ధీమా కూటమి నేతల్లో అత్యధికంగా ఉంది. ఫలితంగా, అసలు పోటీ ప్రతిపక్షంతో కాదని, టిక్కెట్ల కోసం తమలో తామే పోటీ పడాల్సి ఉంటుందని కూటమి అగ్రనాయకత్వానికి ముందే అర్థమైంది. కింది స్థాయి నేతలంతా తామంటే తామే పోటీ చేస్తామని ఎగబడుతుండటంతో సీట్ల పంపకం, సమన్వయం అనేది ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. ఈ అంతర్గత పోటీని, అసమ్మతిని ముందే పసిగట్టిన కూటమి పెద్దలు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ మున్సిపల్ వార్డులు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేయాలనే దానిపై ఓ స్పష్టత తెచ్చేందుకు తెరవెనుక ప్రత్యేక సమన్వయ సమావేశాలు నిర్వహించారు. గత ఎన్నికల ఓట్ల శాతం, స్థానిక బలాబలాలు , ఇరు పార్టీల నేతల అంగీకారం ఆధారంగా ఒక స్థూల ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ చర్చలు ప్రాథమికంగా ఒక కొలిక్కి రావడంతోనే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఏ ఒక్క స్థానంలో కూడా ఓట్ల చీలిక రాకుండా, పరస్పరం సహకరించుకునేలా కింది స్థాయి క్యాడర్‌ను మానసికంగా సిద్ధం చేస్తున్నారు.మరోవైపు, జనసేన పార్టీలో ఈ ఎన్నికల కోసం ప్రత్యేకంగా గ్రౌండ్ వర్క్ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా కూటమి సమన్వయంపై గట్టి సంకేతాలే ఇచ్చారు. కూటమి శ్రేణుల మధ్య ఐక్యత మిస్ కాకూడదని, సీట్ల సర్దుబాటులో ఒకరికొకరు గౌరవం ఇచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, గత ఐదేళ్లుగా పార్టీ కోసం నిలబడి, జెండా మోసి కష్టపడిన నిజమైన జనసైనికులకు ఈ స్థానిక ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించేలా జనసేన అధిష్టానం ఇప్పటికే అంతర్గతంగా సమాచార సేరణ పూర్తి చేసింది. పార్టీ గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల జాబితాను సిద్ధం చేసి, చంద్రబాబుతో సీట్ల సర్దుబాటు చర్చలకు పక్కా వ్యూహంతో సిద్ధమైంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వార్డుల స్థాయిలో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, క్షేత్రస్థాయి నేతల్లో ఆశావహుల సంఖ్య వేలల్లో ఉంది. సీటు దక్కని పక్షంలో తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దిగే ప్రమాదం కూడా లేకపోలేదు. అలాంటి చోట్ల ఆశావాహులను బుజ్జగించి, కూటమి క్రమశిక్షణను కాపాడటంలోనే మూడు పార్టీల సమన్వయకర్తల అసలు పరీక్ష దాగి ఉంది. ఏదేమైనా, ఈ లోకల్ బాడీ ఎన్నికలను విజయవంతంగా ముగించి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని కూటమి భావిస్తుండటంతో, సీట్ల పంపకాల వ్యూహం కీలకం కానుంది.

### 15 తర్వాత మున్సిపల్ ఎన్నికలు

ధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీవ్ర కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో ఐదేళ్ల కాలపరిమితి ముగిసిన స్థానిక సంస్థలకు వీలైనంత త్వరగా ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే రాబోయే సెప్టెంబర్ నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం , ఎన్నికల సంఘం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేశాయి.ఎన్నికల నిర్వహణ వ్యూహంలో భాగంగా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలో ఒకేసారి కాకుండా విడతలవారీగా ఎన్నికలను జరపాలని భావిస్తోంది. ఇందులో భాగంగా

తొలుత పట్టణ ప్రాంతాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు మొగ్గు చూపుతోంది. ఆ తర్వాత గ్రామీణ పరిధిలోకి వెళ్తూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి చేయాలని ప్రణాళిక రచించింది. ఈ రెండు దశలు ముగిసిన అనంతరం ఆఖరిగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వెళ్లాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.జూలై 27వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు సుదీర్ఘంగా డోర్ టూ డో కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ అధిష్ఠానం క్యాడర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తోంది. స్థానిక సమరానికి ముందే పార్టీ నేతల్లో అసంతృప్తిని చల్లార్చేందుకు కూటమి సర్కార్ అడుగులు వేస్తోంది


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# ఎలాన్ మస్క్ 'టెస్లా'.. అమ్మకాలు ఢమాల్.. మూసుకోవాల్సిందే

**హైదరాబాద్ పెన్ పవర్:** లాన్ మస్క్ సంస్థ టెస్లా భారత్‌లోకి భారీ అంచనాల మధ్య అడుగుపెట్టినప్పటికీ, తొలి ఏడాదిలో ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. భారత మార్కెట్‌లోకి టెస్లా అధికారికంగా ప్రవేశించి ఈ నెల 15తో ఏడాది పూర్తయింది. అయితే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ ఒక సంవత్సర కాలంలో కంపెనీ కేవలం 450 కార్లను మాత్రమే విక్రయించినట్లు సమాచారం. గ్లోబల్ మార్కెట్లను శాసిస్తున్న టెస్లాకు భారత మార్కెట్‌లో ఇలాంటి ఆరంభం లభించడం ఆటోమొబైల్ రంగాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### భారీ ధర.. మందగించిన అమ్మకాలు

టెస్లా భారత్‌లో ప్రస్తుతం మోడల్ 'వై'ను మాత్రమే విక్రయిస్తోంది. ఈ ప్రీమియం మోడల్‌ను భారత వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చినా.. అధిక ధర కారణంగా కొనుగోలుదారుల నుంచి ఆశించిన స్పందన లభించలేదని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రారంభ ధర ?59.89 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా ఉండగా తగ్గించిన ధర ?50.89 లక్షలుగా ఉంది. భారత్‌లో అమ్మకాలు ఆశించిన స్థాయిలో సాగకపోవడంతో మే 2026లో కంపెనీ ఏకంగా రూ. 9 లక్షల వరకు ధరను తగ్గించింది. అయినప్పటికీ విక్రయాల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని మార్కెట్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

### టెస్లాకు సవాల్‌గా మారిన అంశాలు

టెస్లా విక్రయాలు ఊపందుకోకపోవడానికి ఆటోమొబైల్ నిపుణులు పలు ప్రధాన కారణాలను విశ్లేషిస్తున్నారు. భారత్‌లో ప్రస్తుతం టెస్లా వాహనాలను పూర్తిగా విదేశాల నుండి దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. దీనివల్ల పన్నుల భారం పడి వాహనాల ధరలు సామాన్యులకు, మధ్యతరగతికి అందనంత ఎత్తుకు చేరాయి. భారత ఈవీ మార్కెట్‌లో ఇప్పటికే టాటా మోటార్స్, మహీంద్రా, ఎంజీ మోటార్, బీవైడీ వంటి కంపెనీలు విభిన్న ధరల శ్రేణిలో బడ్జెట్ ఫ్రెండ్లీ నుండి ప్రీమియం వరకు కార్లను అందుబాటులో ఉంచాయి. ఇది టెస్లాకు పెద్ద సవాల్‌గా మారింది. భారత వినియోగదారులు ధరకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు విస్తృత సర్వీస్ నెట్‌వర్క్, ఛార్జింగ్ మౌలిక వసతులు, విడిభాగాల లభ్యతను కీలకంగా పరిగణిస్తారు. ఈ విషయాల్లో దేశీయ సంస్థలకు ఉన్న పట్టు టెస్లాకు ఇంకా లభించలేదు.

### భవిష్యత్తు వ్యూహంపైనే ఆశలు

భారత ఈవీ మార్కెట్ చాలా వైవిధ్యమైనది. ఇక్కడ కేవలం బ్రాండ్ ఇమేజ్ మాత్రమే సరిపోదు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు మార్చుకోవాలని ఆటోమొబైల్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.
తొలి ఏడాది నిరాశపరిచినప్పటికీ భారత మార్కెట్‌ను టెస్లా దీర్ఘకాలిక అవకాశాల దృష్ట్యా ఎంతో కీలకంగా చూస్తోంది. భవిష్యత్తులో భారత్‌లోనే స్థానిక తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం లేదా భారత్ కోసమే ప్రత్యేకంగా తక్కువ ధర కలిగిన మరిన్ని మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా ధరలను తగ్గించేందుకు మస్క్ బృందం యోచిస్తోంది.మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా సక్సెస్‌ఫుల్ ఈవీ బ్రాండ్‌గా పేరుగాంచిన టెస్లాకు భారత మార్కెట్‌లో తొలి ఏడాది మాత్రం 'స్పీడ్ బ్రేకర్' లాంటి అనుభవాన్నే మిగిల్చింది. రాబోయే రోజుల్లో స్థానిక ఉత్పత్తి, సరసమైన ధరలతో వస్తేనే టెస్లా ఇండియాలో దూసుకుపోయే అవకాశం ఉంది.

## ఖరీఫ్ ఆశల గల్లంతు

**కర్నూలు జూలై 18 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ఎప్పటి నుంచో వెన్నెముకగా నిలుస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ఐటీ , పారిశ్రామిక రంగాల అభివృద్ధిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టినా, ఇప్పటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారం వ్యవసాయమే. అయితే ఈ ఏడాది ఎల్ నినో ( ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. పంటల సాగు ప్రారంభం కావాల్సిన సమయంలోనే వానలు లేకపోవడంతో ఖరీఫ్ సీజన్‌పై అనిశ్చితి నెలకొంది.సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ తొలి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి. ఈసారి ప్రారంభంలో అక్కడక్కడా స్వల్ప వర్షాలు కురిసినా, ఆ తర్వాత వర్షాలు దాదాపు పూర్తిగా నిలిచిపోయాయి. గత నెలన్నర కాలంలో రాష్ట్రానికి రావాల్సిన వర్షపాతం కంటే సుమారు 49 శాతం తక్కువ వర్షం మాత్రమే నమోదవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సగటున 170.3 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా కేవలం 86.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది.ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర కరవుతో అల్లాడుతోంది. జూలై తొలి పదిహేను రోజుల్లో దాదాపు 94 శాతం వరకు వర్షపాతం లోటు నమోదవడం అక్కడి రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. అదే సమయంలో కోస్తా ఆంధ్ర జిల్లాల్లో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదు. అక్కడ కూడా సాధారణ స్థాయితో పోలిస్తే దాదాపు 70 శాతం తక్కువ వర్షం కురిసింది. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏ ఒక్క జిల్లాలోనూ సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడం పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో చెప్పకనే చెబుతోంది.రాష్ట్రంలోని 676 మండలాల్లో అధిక శాతం ప్రాంతాలు వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నాయి. దీంతో భూగర్భ జలాల మట్టం వేగంగా పడిపోతోంది. బోర్లు ఎండిపోవడం, చెరువులు నీరు కోల్పోవడం, రిజర్వాయర్లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకోవడం రైతుల్లో మరింత ఆందోళన పెంచుతోంది.ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వరి, వేరుశనగ, పత్తి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు ఈసారి తీవ్ర ప్రభావానికి గురయ్యే అవకాశం కనిపిస్తోంది. వర్షాలు లేకపోవడం మాత్రమే కాకుండా, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతుండటంతో విత్తనాలు వేయడానికి కూడా రైతులు వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సాగు పనులు నిలిచిపోయాయి. ఈ పరిస్థితి కొనసాగితే వ్యవసాయ ఉత్పత్తిపై మాత్రమే కాకుండా గ్రామీణ ఉపాధి, రైతుల ఆదాయం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.
వాతావరణ పరిస్థితులు త్వరగా మారి జూలై రెండో పక్షంలో అయినా మంచి వర్షాలు కురిస్తే కొంతవరకు పరిస్థితి మెరుగుపడే అవకాశముందని వ్యవసాయ నిపుణులు భావిస్తున్నారు. లేకపోతే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతులకు తీవ్ర నిరాశను మిగిల్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని రైతు సంఘాలు సూచిస్తున్నాయి.

## టీడీపీలోకి వాసిరెడ్డి...

విజయవాడ జూలై 18 పెన్ పవర్: వైసీపీ నుంచి బయటకు వచ్చిన మహిళా నాయకురాలు.. వాసిరెడ్డి పద్మకు పొలిటికల్‌గా లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తోంది. తాజాగా మంత్రి నారా లోకేష్‌తో ఆమె భేటీ అయ్యారు. దీంతో త్వరలోనే ఆమె టీడీపీ కండువా కప్పుకొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రతి విషయంలోనూ దూకుడుగా ఉండే వాసిరెడ్డి పద్మ దాదాపు 20 ఏళ్లకుపైగానే రాజకీయాల్లో కొనసాగుతున్నారు.వైసీపీ అధికార ప్రతినిధిగా.. ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా వ్యవహరించారు. గత ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించినా.. జగన్ ఆమెకు అవకాశం ఇవ్వలేదు. దీంతో అప్పటి ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఎన్నికల అనంతరం.. వైసీపీ నుంచి బయటకు వచ్చిన పద్మ.. సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. జగన్ కారణంగానే అందరూ ఓడిపోయారని అన్నారు. పార్టీని నడిపించడం.. నాయకులను సమన్వయం చేయడం కూడా రాదని పద్మ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి బయటకు వచ్చిన ఆమె.. అప్పటి నుంచి ఏ పార్టీలోనూ చేరకుండా మౌనంగా ఉన్నారు. సుమారు ఏడాదిన్నరగా మౌనంగా ఉన్న పద్మ.. తాజాగా టీడీపీలో చేరనున్నట్టు తెలుస్తోంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్‌తో ఆమె భేటీ అయ్యారు. ఆయన పనితీరు, మంత్రి వర్గంలో వ్యవహరిస్తున్న తీరునుకొనియాడారు.అయితే.. ఇప్పటికిప్పుడు వాసిరెడ్డి చేరికపై పార్టీలో ఎలాంటి ప్రకటన రాలేదు. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పద్మకు అవకాశం దక్కుతుందని పార్టీ నాయకులు చెబుతున్నారు. పైగా వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు ప్రాధాన్యం పెరుగుతున్న దరిమిలా వాసిరెడ్డికి టీడీపీ తరఫున పోటీ చేసేందుకు కూడా మంచి అవకాశం చిక్కే పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# ముద్రగడ ఫ్యామిలీ ఫ్యూచర్ ఏంటీ



**కాకినాడ, జూలై 17 పెన్ పవర్:**
దశాబ్దాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తన సంచలన నిర్ణయాలతో, సుదీర్ఘ సామాజిక పోరాటాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం మృతితో ఒక సుదీర్ఘ అధ్యాయం ముగిసింది. అయితే, ఆయన జీవిత చరమాంకంలో, అంత్యక్రియల వేళ కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నడిపిన రాజకీయ వ్యూహాలు ఆయన కుటుంబానికి కనీస ప్రశాంతత లేకుండా చేశాయి. జీవించి ఉన్నంత కాలం ముద్రగడ చేత సుదీర్ఘ లేఖలు రాయించి, తమ పొలిటికల్ అజెండా కోసం ఆయన ఇమేజ్‌ను వాడుకున్న వైసీపీ.. ఇప్పుడు ఆయన లేని తరుణంలో ఆ కుటుంబాన్ని పట్టించుకుంటుందా అన్న చర్చ నడుస్తుంది.గత ఎన్నికల ముందు ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరిన నాటి నుండి, ఆయనను పూర్తిగా ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించే ఒక రాజకీయ ఆయుధంగానే అధినాయకత్వం వాడుకుందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. కూటమి నేతలపై లేఖల అస్త్రాలు సంధించడానికి, కుల సమీకరణలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి నాటి అధికార పార్టీ ఆయనకు ప్రాధాన్యతనిచ్చింది. కానీ, ఇప్పుడు ఆయన భౌతికంగా లేరు. ముద్రగడ రాజకీయ వారసత్వాన్ని మోయాల్సిన ఆయన కుమారుడు గిరిబాబు ప్రస్తుతానికి రాజకీయంగా అంత యాక్టివ్‌గా లేరు, పైగా ఆర్థికంగానూ పటిష్టమైన స్థితిలో లేరనే గుసగుసలు కిర్లంపూడి వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి బలహీనమైన తరుణంలో వైసీపీ ఆ కుటుంబాన్ని ఎంతవరకు ఆదుకుంటుందనేది పెద్ద ప్రశ్నార్థకమే.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ శైలిని దగ్గరుండి గమనించిన ఎవరికైనా ఒక విషయంపై పూర్తి స్పష్టత ఉంటుంది. తమకు రాజకీయంగా అవసరం ఉన్నంత కాలమే ఎవరికైనా రెడ్ కార్పెట్ పరుస్తారని, ఒకసారి ఆ అవసరం తీరిపోయాక వారిని కరివేపాకులా తీసిపారేస్తారనే విమర్శలు పార్టీలోనే బలంగా ఉన్నాయి. గతంలో పార్టీ కోసం కష్టపడిన ఎందరో సీనియర్ల కుటుంబాలను జగన్ రెడ్డి ఎలా పక్కన పెట్టారో ఉదాహరణలు కళ్లముందే ఉన్నాయి. ఇప్పుడు ముద్రగడ కుటుంబం విషయంలోనూ ఇదే రిపీట్ కాబోతోందని, జగన్ కానీ, వైసీపీ టాప్ లీడర్‌షిప్ కానీ ఇకపై ముద్రగడ కుటుంబాన్ని పెద్దగా పట్టించుకునే ప్రసక్తే లేదని అంటున్ను.ప్రస్తుతానికి ముద్రగడ మృతి పట్ల వైసీపీ నేతలు సానుభూతి ప్రకటిస్తున్నప్పటికీ, రాబోయే రోజుల్లో వారి అసలు రంగు బయటపడుతుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ముద్రగడ వారసులకు అసెంబ్లీ లేదా పార్లమెంట్ టిక్కెట్ ఇచ్చే ఉద్దేశం జగన్ మోహన్ రెడ్డికి అస్సలు లేదు. కష్టకాలంలో
జెండా మోసేవారికే దిక్కులేని వైసీపీలో, కేవలం ఎన్నికల ముందు వచ్చి చేరిన సీనియర్ నేత కుటుంబానికి భవిష్యత్తు సీట్ల కేటాయింపుల్లో అగ్రతాంబూలం ఇస్తారని అనుకోవడం ముమ్మాటికీ అమాయకత్వమే అవుతుంది. ఇప్పుడున్న సానుభూతి పవనాలు చల్లారిన తర్వాత, సరిగ్గా మరో ఆరు నెలలకో లేదా ఏడాదికో ముద్రగడ కుటుంబానికి వైసీపీలో ఎలాంటి ప్రాధాన్యత దక్కుతుందో, ఎన్ని అవమానాలు ఎదురవుతాయో అందరూ ప్రత్యక్షంగా చూస్తారని వేసీపీ నేతలే జోస్యం చెబుతున్నారు

# పోలవరానికి పర్యాటక శోభ



**రాజమండ్రి, జూలై 18 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో పోలవరానికి పర్యాటక శోభను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. పోలవరం డ్యామ్‌తోపాటు గోదావరి నదీ తీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు ప్రాంతంతోపాటు ప్రాజెక్టు దిగువన, ఎగువన టూరిజం డెవల్మెంట్‌కు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈ అంశంపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, టూరిజం శాఖ అధికారలుతో పాటు ఏజెన్సీలతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు.
నదీతీరం వెంట టూరిజం ప్రాజెక్టులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు వద్ద కేబుల్ బ్రిడ్జ డిజైన్, స్పిల్ వే బ్యూటిఫికేషన్ సహా మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధిలో అనుభవం ఉన్న నిప్పాన్ కోయి సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలో నదికి ఇరువైపులా పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటుపై చర్చించారు.పోలవరం ప్రాజెక్టు ఎగువన భద్రాచలం సమీపం వరకు ఏపీ భూభాగంలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సమృద్ధిగా నీటి వనరులు, పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో మంచి పర్యాటక ప్రాంతంగా పోలవరం మారుతుందని సీఎం అన్నారు. ఎకో టూరిజం, రాక్ క్లైంబింగ్, వెల్‌నెస్ సెంటర్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్ వంటి వాటికి అనుకూలంగా మార్చాలని సీఎం సూచించారు. ఈ నేపథ్యంలో పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక రంగంలోనూ పోలవరాన్ని ప్రత్యేకంగా నిలపేలా చేయాలన్నారు.ఇంజనీరింగ్ టూరిజం, రివర్ ఫ్రంట్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం డెవల్మెంట్‌కు ఈ ప్రాంతం అత్యంత అనుకూలమన్న ఏజెన్సీ.. వాటర్ స్పోర్ట్స్‌కు సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని వివరించింది. స్పిల్ వే దిగువున నది మధ్యలో 500 ఎకరాల ఐ లాండ్ స్థలాన్ని అభివృద్ధి చేసే విషయంలో పలు డిజైన్లు ప్రతిపాదనలను అందించారు. అలాగే మధ్యలో ఉండే వాటర్ బాడీలు, కొండలను పర్యాటక ప్రాంతాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను సంస్థ ప్రతినిధులు వివరించారు. స్పిల్ వే దిగువన కేబుల్ బ్రిడ్జ డిజైన్లపైనా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐలాండ్‌గా ఉన్న ప్రాంతంతో పాటు చుట్టుపక్కల మొత్తం 1,500 ఎకరాల్లో తీసుకురాదగిన ప్రాజెక్టులపై నిప్పాన్ కోయి సంస్థ ప్రజెంటేషన్‌లో పలు ప్రతిపాదనలు చేసింది.ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడంతో పాటు...పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని, స్థానికంగా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజెంటేషన్ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యాటక ప్రాజెక్టులు తీసుకువస్తామని సీఎం స్పష్టం చేశారు. అధికారులు ఆమేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

# ‘బాధపడడం ఎందుకు?’.. రోహిత్ రిటైర్మెంట్ ప్రచారంపై కపిల్ దేవ్

**రోహిత్ రిటైర్మెంట్‌పై జోరు ప్రచారం**

**దీనిపై స్పందించిన కపిల్ దేవ్**

**ఏదో ఒకరోజు వీడ్కోలు చెప్పక తప్పదని వ్యాఖ్య**

**ఇన్నేళ్లు రోహిత్ ఎంతో ఆనందం పంచాడని వెల్లడి**


**అతడి రిటైర్మెంట్‌ను సెలబ్రేట్ చేసుకోవాలని సూచన**

**బాధపడాల్సిన అవసరం లేదని హితవు**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రచారంపై మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ స్పందించాడు. రోహిత్ క్రికెట్‌కు వీడ్కోలు పలికే రోజు ఎప్పుడొచ్చినా అది బాధపడాల్సిన సందర్భం కాదని, సంబరాలు చేసుకోవాల్సిన క్షణమని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో జరిగే మూడో వన్డే రోహిత్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ కావొచ్చన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన స్పందించాడు. “బాధ ఎందుకు? ఇన్నేళ్లుగా రోహిత్ మనందరికీ ఎంతో ఆనందం పంచాడు. ఏదో ఒకరోజు అందరూ క్రికెట్‌ను వీడాల్సిందే. సునీల్ గవాస్కర్, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే, సచిన్ టెండూల్కర్ ఇలా అందరూ వీడారు. అలాగే రోహిత్ కూడా ఒకరోజు తప్పకుండా వీడ్కోలు చెబుతాడు” అని కపిల్ దేవ్ అన్నాడు. రోహిత్ వెళ్లే రోజు అతడి కెరీర్‌ను గర్వంగా గుర్తుచేసుకోవాలని కపిల్ సూచించాడు. “దేశానికే కాదు, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు అతడు ఎన్నో అద్భుతమైన క్షణాలు అందించాడు. అలాంటి ఆటగాడి ప్రయాణాన్ని బాధగా కాకుండా సెలబ్రేట్ చేసుకోవాలి” అని పేర్కొన్నాడు. అంతేకాదు, రోహిత్ రిటైర్ అయితే సెంచరీతో చిరస్మరణీయంగా వీడ్కోలు పలకాలని ఆకాంక్షించాడు. “ఏదో ఒకరోజు వెళ్లాల్సిందే. కానీ వెళ్లే ముందు శతకం బాది వెళ్లాలని కోరుకుంటున్నా” అని చెప్పాడు. 2007లో ఐర్లాండ్‌పై వన్డే అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో వరుసగా 11, 26 పరుగులకే పరిమితమవడంతో రిటైర్మెంట్ ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు ఎనిమిది వన్డేల్లో 241 పరుగులు చేసిన రోహిత్ సగటు 30.12గా ఉంది. ప్రస్తుతం లార్డ్స్ వేదికగా జరగనున్న నిర్ణయాత్మక మూడో వన్డేపై అందరి దృష్టి నెలకొంది.

# మెస్సీకి గోల్డెన్ ఛాన్స్.. ఫైనల్‌లో బద్దలు కొట్టే 5 రికార్డులివే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం న్యూజెర్సీ స్టేడియంలో స్పెయిన్‌తో జరగబోయే ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ లో అర్జెంటీనా లెజెండ్ లియోనెల్ మెస్సీ కెరీర్‌లో ఆఖరి ప్రపంచకప్ అయ్యే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం 39 ఏళ్ల వయసున్న మెస్సీ.. 43 ఏళ్ల వయసులో 2030లో మరో వరల్డ్ కప్ ఆడటం చాలా కష్టమే కాబట్టి, ఈ మ్యాచ్‌తోనే అతడు తన అంతర్జాతీయ కెరీర్‌కు గుడ్ బై చెప్పాలని భావిస్తున్నాడు. ఈ టోర్నీలో ఇప్పటికే 8 గోల్స్, 4 అసిస్ట్‌లతో అద్భుత ఫామ్‌లో ఉన్న గోట్ మెస్సీ, ఈ ఫైనల్ మ్యాచ్ లో ఫుట్‌బాల్ చరిత్రలోని పలు ఆల్‌టైమ్ రికార్డులను బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు. ఆ రికార్డుల గురించి ఇప్పుడు ఎ6 వెలుగు వెబ్ సైట్ లో తెలుసుకుందాం..

ఆదివారం మైదానంలోకి అడుగు పెట్టగానే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన అత్యంత వృద్ధ అవుట్‌ఫీల్డ్ (గోల్‌కీపర్ కాకుండా) ఆటగాడిగా మెస్సీ రికార్డు సృష్టిస్తాడు.

సరికొత్త సవరణ: ఇక్కడ ఒక చిన్న ఆసక్తికరమైన విషయం గమనించాలి. ఒరిజినల్ నోట్స్‌లో మెస్సీ వయసును పొరపాటున “29 ఏళ్లు” అని పేర్కొన్నారు, కానీ ప్రస్తుతం 2026 జూలై నాటికి మెస్సీ అసలు వయసు 39 ఏళ్ల 25 రోజులు.

1982 ఫైనల్లో ఇటలీ గోల్‌కీపర్ డినో జోఫ్ 40 ఏళ్ల వయసులో ఆడి ఓవరాల్‌గా రికార్డు సృష్టించగా, అవుట్‌ఫీల్డర్లలో మెస్సీదే అగ్రస్థానం కానుంది. అంతేకాదు, ఈ మ్యాచ్‌లో మెస్సీ గనుక ఒక గోల్ చేస్తే.. ఫైనల్లో గోల్ చేసిన అత్యంత వృద్ధ ఆటగాడిగా నిలుస్తాడు. తద్వారా 1958లో 35 ఏళ్ల వయసులో గోల్ చేసిన స్వీడన్ ప్లేయర్ నిల్స్ లీడ్‌హోమ్ రికార్డును అధిగమిస్తాడు.

**మూడు ప్రపంచకప్ ఫైనల్స్ ఆడిన సెకండ్ ప్లేయర్:**

మెస్సీ కెరీర్‌లో ఇది మూడో ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ కానుంది. గతంలో ఆయన 2014 (జర్మనీతో ఓటమి), 2022 (ఫ్రాన్స్‌పై విజయం) ఫైనల్స్ ఆడాడు. ఫుట్‌బాల్ చరిత్రలో 3 ప్రపంచకప్ ఫైనల్స్ ఆడిన రెండో ఆటగాడిగా బ్రెజిల్ దిగ్గజం కాఫు (ఝుటబ - 1994, 1998, 2002) సరసన లియోనల్ మెస్సీ నిలుస్తాడు.

**కెప్టెన్‌గా రెండు వరల్డ్ కప్‌లు గెలిచిన తొలి ఆటగాడు:**

ఫుట్‌బాల్ చరిత్రలో ముందెన్నడూ ఏ కెప్టెన్ కూడా తన జట్టుకు రెండుసార్లు ప్రపంచకప్ టైటిల్ ని ఇప్పటి వరకు అందించలేదు. ఆదివారం అర్జెంటీనా గెలిస్తే, రెండుసార్లు కెప్టెన్‌గా ట్రోఫీని ముద్దాడిన ప్రపంచంలోనే ఏకైక ప్లేయర్ గా మెస్సీ చరిత్ర సృష్టించనున్నాడు.

**ఒకే ఎడిషన్‌లో అటాకింగ్ కాంట్రిబ్యూషన్స్:**

ప్రస్తుత 2026 ప్రపంచకప్‌లో మెస్సీ 8 గోల్స్, 4 అసిస్ట్‌లతో మొత్తం 12 గోల్ కాంట్రిబ్యూషన్స్ (భాగస్వామ్యాలు) అందించాడు. 1970లో పశ్చిమ జర్మనీకి చెందిన గెర్డ్ ముల్లర్ సాధించిన 13 గోల్స్-అసిస్ట్‌ల రికార్డును అధిగమించడానికి మెస్సీకి మరో రెండు పాయింట్లు (గోల్ లేదా అసిస్ట్) మాత్రమే అవసరం. ఒక గోల్ సాధిస్తే ముల్లర్ రికార్డును ఈక్వల్ చేస్తాడు. రెండు సాధిస్తే వరల్డ్ రికార్డ్ బ్రేక్ అవుతుంది.

**అరుదైన రికార్డులు:**

రెండు వేర్వేరు ఫైనల్స్‌లో గోల్స్: స్పెయిన్‌పై లియోనల్ మెస్సీ గోల్ చేస్తే.. రెండు వేర్వేరు ప్రపంచకప్ ఫైనల్స్‌లో గోల్స్ చేసిన 6వ ఆటగాడిగా నిలవనున్నాడు, పెలే, పాల్ బ్రెయిట్నర్, జినెదిన్ జిదాన్, కిలియన్ ఎంబాప్పేల సరసన చేరనున్నాడు.

వరల్డ్ కప్ ఫైనల్స్ మోస్ట్ గోల్స్: 2022 ఫైనల్లో మెస్సీ రెండు గోల్స్ చేశాడు. ఈ మ్యాచ్‌లోనూ రెండు గోల్స్ (దీఝుఎవ) చేస్తే, ప్రపంచకప్ ఫైనల్స్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన ఎంబాప్పే రికార్డును సమం చేస్తాడు.

ఫ్రీ-కిక్ రికార్డు: ఒకవేళ మెస్సీ ఫ్రీ-కిక్ ద్వారా గోల్ సాధిస్తే, ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక ఫ్రీ-కిక్ గోల్స్ చేసిన ప్లేయర్స్ జాబితాలో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 2 ఫ్రీ-కిక్ గోల్స్ మాత్రమే ఉన్నాయి.

# అర్జెంటీనా ఔం స్పెయిన్ మధ్య ఫైనల్ ఫైట్.. ఎవరు గెలిస్తే భారత్‌కు లాభమో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రంవచవ్యాప్తంగా కోట్ల మంది ఫుట్‌బాల్ ఫ్యాన్స్ (ఆదివారం, జూలై 19న) జరగబోయే ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక మెగా సమరంలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా వర్సెస్ స్పెయిన్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ప్రాణాలు పెట్టి ఆడి, హేమాహేమీ జట్లను మట్టికరిపించి ఈ రెండు టీమ్స్ తుది పోరుకు సిద్ధమయ్యాయి. మన దేశంలో ఫుట్‌బాల్‌కు అంతగా ఆదరణ లేకపోయినా, ఈ ఫైనల్ మ్యాచ్‌పై భారత క్రికెట్ ఫ్యాన్స్ కూడా ప్రత్యేకమైన ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. దీని వెనుక ఒక ఆసక్తికరమైన క్రికెట్ సెంటిమెంట్ దాగి ఉండటమే దీనికి ప్రధాన కారణం.

**2010లో స్పెయిన్ గెలుపు.. 2011లో భారత్ మ్యాజిక్:**

భారత క్రికెట్ ప్రేమికులు ఎప్పటికీ మర్చిపోలేని మధురమైన ఏడాది 2011. మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు వన్డే వరల్డ్ కప్ గెలిచి, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ చిరకాల కోరికను నెరవేర్చిన ఏడాది అది.. కానీ దీనికి సరిగ్గా ఒక ఏడాది ముందు, అంటే 2010లో స్పెయిన్ జట్టు ఫిఫా వరల్డ్ కప్ ని సొంతం చేసుకుంది. స్పెయిన్ ఫుట్‌బాల్ కప్ కొట్టిన తర్వాత ఏడాదే టీమిండియా క్రికెట్‌లో వరల్డ్ కప్ గెలిచాం.. కాబట్టి, ఈ సెంటిమెంట్‌కు బలమైన పునాది వేసింది.

**2022 అర్జెంటీనా విజయం..- 2023లో గుండెకోత:**

ఇక ఈ సెంటిమెంట్‌ను ఫ్యాన్స్ మరింత బలంగా నమ్మడానికి మరో కారణం కూడా ఉంది. అదేనండి

బాబోయ్ 2023 వరల్డ్ కప్ ఫలితం.. లియోనల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా జట్టు 2022లో ఫిఫా వరల్డ్ కప్ గెలిచింది. కానీ, ఆ మరుసటి ఏడాది జరిగిన 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని ఇండియన్ టీమ్ అద్భుతంగా ఆడి ఫైనల్ కి వెళ్లింది. కానీ దురదృష్టవశాత్తూ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగా ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది. అర్జెంటీనా గెలిచిన తర్వాత ఏడాది భారత్‌కు నిరాశే ఎదురవడంతో ఫ్యాన్స్ ఈ లాజిక్‌ను నమ్ముతున్నారు.

**2026 ఫైనల్ ఫలితం.. 2027 వన్డే వరల్డ్ కప్ ఇండియాదేనా:**

ప్రస్తుతం 2026లో జరుగుతున్న ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ ఫలితంపైనే భారత్ 2027 వన్డే వరల్డ్ కప్ భవిష్యత్తు ఆధారపడి ఉందని క్రికెట్ ఫ్యాన్స్ లెక్కలేసుకుంటున్నారు. ఒకవేళ ఈసారి అర్జెంటీనా గెలిస్తే, భారత్ 2027 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ వరకు వెళ్లి మళ్లీ ఓడిపోతుందని టెన్షన్ పడుతున్నారు. అదే స్పెయిన్ కానీ గెలిస్తే మాత్రం 2027 వన్డే ప్రపంచ కప్ ఖచ్చితంగా మనమే గెలుస్తామని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. ఈ ముచ్చట వినడానికి చాలా విచిత్రంగా ఉన్నప్పటికీ, స్పోర్ట్స్‌లో సెంటిమెంట్స్‌కు ఉండే క్రేజ్ వేరబ్బా..

# బేబీ బంప్‌తో స్టన్నింగ్ లుక్... రెడ్ బీచ్ డ్రెస్‌లో ఆకట్టుకున్న ‘సామజవరగమన’ బ్యూటీ



**దక్షిణాది చిత్రసీమలో దూసుకుపోతున్న యషికా ఆనంద్, ఎరుపు రంగు గ్లామరస్ లుక్‌లో మెరిసిపోతోంది.**



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సామజవరగమన’ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నవ్వుతో సౌత్ ఇండియాలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ నటి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. థాయిలాండ్‌లోని ఫుకెట్ బీచ్ రిసార్ట్‌లో రెడ్ కలర్ ప్రింటెడ్ మ్యాక్సీ డ్రెస్ ధరించి, తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఆమె దిగిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.

**పెళ్లి తర్వాత కూడా కెరీర్‌లో దూకుడు:**

మోడలింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రెబా మోనికా జాన్ ట్రెడిషనల్ శారీస్ అయినా, మోడ్రన్ వెస్ట్రన్ వేర్ అయినా చాలా స్టైలిష్‌గా క్యారీ చేస్తుంది. ఈమె 2022 జనవరిలో తన చిరకాల మిత్రుడు జోమోన్ జోసెఫ్‌ను వివాహం చేసుకున్నారు. ఇక ఇక పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్న ఈ బ్యూటీ, తెలుగులో సామజవరగమన తో పాటు మృత్యుంజయ్, మ్యాడ్ స్క్వేర్ వంటి క్రేజీ చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

**బీచ్ లో రెడ్ డ్రెస్ హంగామా - ప్రెగ్నెన్సీ గ్లో:**

ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న రెబా, ద నాకా ఫుకెట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. అక్కడ బీచ్ ఒడ్డున వైబ్రెంట్ రెడ్ ప్రింటెడ్ స్ట్రాపీ మ్యాక్సీ బీచ్ డ్రెస్ ధరించి సరికొత్తగా ఫోటోలకు పోజులిచ్చింది. హై లెగ్ స్లిట్ ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె తన మెటర్నిటీ లుక్‌ను ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రదర్శించింది. ఇక ఇక ఆమె ముఖంలో కనిపిస్తున్న ప్రెగ్నెన్సీ గ్లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. “ప్రెగ్నెన్సీ గ్లో అనేది నిజంగానే అద్భుతం” అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

**సమయం ఎంత వేగంగా గడిచిపోయింది:**

తన బేబీ బంప్ ఫోటోలను షేర్ చేస్తూ రెబా మోనికా జాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన క్యాప్షన్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. “సమయం ఇంత వేగంగా ఎలా గడిచిపోయింది? బేబీ బంప్‌తో గడిపే చివరి కొన్ని రోజులు ఇవి” అంటూ ఆమె ఎమోషనల్ అయ్యింది. ఇక త్వరలోనే మాతృత్వపు తీపి అనుభూతిని పొందబోతున్న తరుణంలో ఆమె ముఖంలోని ఆనందం ఈ ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తోంది. రెబా షేర్ చేసిన ఈ బ్యూటిఫుల్ ఫోటోలు చూసి ఫ్యాన్స్, సెలబ్రిటీలు ఆమెకు పెద్ద ఎత్తున కంగ్రాట్స్ చెప్తున్నారు. ఈ ప్రెగ్నెన్సీ సమయంలో జాగ్రత్తగా ఉండాలంటూ అభిమానులు కామెంట్ల సెక్షన్‌లో ప్రేమను కురిపిస్తున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో రాచరికపు అందాన్ని వలకబోసే ఈ సామజవరగమన బ్యూటీ, ఇప్పుడు ప్రెగ్నెన్సీ లుక్‌లోనూ అంతే స్టైలిష్‌గా మరియు క్యూట్‌గా కనిపిస్తూ అందరి హృదయాలను గెలుచుకుంటోంది.



**యోధురాలి తరహా బంగారు వర్ణపు వేషధారణలో జియోర్జియా ఆండ్రియాని మెరుపులు**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com